@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

బుధవారం
18 నవంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :135
పేజీలు : 12 వెల : 5/-

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్ఫూర్తి తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికీ అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857



శబరిమలలో తిరుపతి తరహా

మెగా ప్రాజెక్టు

- కేరళ సీఎం కీలక ప్రకటన
- తిరుపతి మోడల్‌లో శబరిమల అభివృద్ధి.. కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అయ్యప్ప భక్తులకు అత్యాధునిక వసతులు
- సమగ్ర మౌలిక వసతుల కల్పన
- కొచ్చి విమానాశ్రయంలో 5,000 చదరపు అడుగుల్లో ప్రత్యేక సేవా కేంద్రం
- భక్తుల రాకను మరో 50 శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

సమ్మక్క సాగర్‌కు ఎన్వోసీపై కదలిక!

- ఛత్తీస్‌గఢ్ సీఎంతో రేవంత్‌రెడ్డి కీలక భేటీ
- నిరభ్యంతర పత్రం ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన విష్ణుదేవ్‌సాయి
- ఎన్వోసీ ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామని హామీ
- ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంతో ముంపుపై స్పష్టత
- 6.94 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టు
- నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం



హైదరాబాద్ / రాయ్‌పూర్

తెలంగాణలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చే లక్ష్యంతో చేపట్టిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ప్రయత్నం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయితో భేటీ అయి, తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) ఇవ్వాలని కోరారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలంగాణ సీఎంతో వెల్లడించింది. ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపింది.

ప్రధాని మోదీతో చర్చల అనంతరం రాయ్‌పూర్‌కు సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రెండు రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనూ ఈ అంశంపై చర్చించిన రేవంత్‌రెడ్డి, మంగళవారం దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ - మిగతా 12లో



ఆయిల్ పామ్ రైతులకు

80:20 ఆదాయ వాటా?

- 75:25 నిష్పత్తిని మార్చాలని రైతుల విజ్ఞప్తి..
- కేంద్రానికి లేఖ రాయాలని అధికారులకు తుమ్మల ఆదేశం
- టన్నుకు రూ.25 వేల కనీస గ్యారంటీ ధరకు డిమాండ్..
- 80:20 విధానంతో రూ.1,516 అదనపు ఆదాయం వస్తుందని రైతుల వివరణ

హైదరాబాద్

ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు మరింత ఆదాయం కల్పించేలా ఆదాయ పంపిణీ నిష్పత్తిని 75:25 నుంచి 80:20కి మార్చాలని రైతులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. రైతులకు ప్రస్తుతం అమలవుతున్న ఆదాయ వాటా విధానంలో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శికి వెంటనే లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల - మిగతా 12లో



వాయు కాలుష్యంలో

40 శాతం బాధ్యత నాదే

- రవాణా రంగం నుంచి వెలువడుతున్న ఉద్గారాలపై కీలక వ్యాఖ్యలు..
- ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగానికి పిలుపు
- రవాణా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు విధాన నిర్ణేతగా తనకూ బాధ్యత ఉంది
- కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

భారత్‌లో భారీ పెట్టుబడులకు

అమెజాన్ సై..

- పునరుత్పాదక రంగంపై ఫోకస్
- భారత్‌లో రూ.58 వేల కోట్ల పైచిలుకు పెట్టుబడి
- కర్ణాటక మధ్యప్రదేశ్ రాజస్థాన్‌లలో నాలుగు భారీ ప్రాజెక్టుల ప్రకటన
- 2 గిగావాట్లకు చేరనున్న అమెజాన్ హరిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం



భారత్-ఆసియాన్ బంధం మరింత బలోపేతం

- ఇండో-పసిఫిక్ భద్రతకు క్వాడ్.. ఆసియాన్‌తో వ్యూహాత్మక బంధం!
- శాంతి, స్థిరత్వం, అభివృద్ధే లక్ష్యంగా భారత్ అడుగులు
- మనీలాలో ప్రధాని మోదీ కీలక ప్రసంగం..
- సముద్ర భద్రత నుంచి సెమీకండక్టర్ల వరకు సహకారం..
- ఆసియాన్ దేశాలకు పలు ప్రతిపాదనలు



కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు..

హామీల అమలేది?



- అభయహస్తం హామీలు అమలు కాలేదంటూ హరీశ్‌రావు విమర్శలు
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై ప్రభుత్వాన్ని నిలదీత
- రుణమాఫీ, రైతు భరోసా నిధులపై ప్రశ్నలు

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. గొప్పగా ప్రకటించిన అభయహస్తం హామీలు నెరవేరకపోవడంతో అది 'మొండి హస్తం'గా మారిందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ - మిగతా 12లో



విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి

- రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు.. రాహుల్ గాంధీ కౌంటర్
- సోనియా గాంధీ పుస్తకావిష్కరణలో తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకున్న రాహుల్
- తల్లిదండ్రుల భోజన సమయాల గురించి మాట్లాడిన వ్యాఖ్యలపై విమర్శలు
- విమర్శలకు కౌంటర్‌గా ఎక్స్‌లో శివపార్వతుల శిల్పం ఫొటో పోస్ట్ చేసిన ప్రతిపక్ష నేత

మోదీ ప్రభుత్వ విధానాలే ద్రవ్యోల్బణానికి కారణం

- నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయి
- నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం..
- ప్రధాని రాజకీయాల్లో బిజీగా ఉన్నారంటూ కాంగ్రెస్ విమర్శ
- ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి



కోటి కుటుంబాలకు బీమా భరోసా

- తెలంగాణలో కోటి కుటుంబాలకు రూ.5 లక్షల బీమా
- నవంబర్ 19న సిద్దిపేట నుంచి ప్రారంభం
- కుటుంబ పెద్దకు జీవిత బీమా రక్షణ
- గ్రామగ్రామాన దరఖాస్తుల స్వీకరణ
- పాత బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు
- కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు



హైదరాబాద్

తెలంగాణలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. అదే వేదిక నుంచి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి పథకాల అమలుపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ - మిగతా 12లో

సంపాదకీయం

డీ లిమిటేషన్ బిల్లు.. కాంగ్రెస్ ఒంటరి

దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ రాజకీయాల్లో అనూహ్యమైన ఏకాభిప్రాయం దిశగా అడుగులు పడుతున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ రాజకీయాల్లో అనూహ్యమైన ఏకాభిప్రాయం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. గత ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును మూకుమ్మడిగా వ్యతిరేకించి అడ్డుకున్న ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలక భాగస్వామ్య పక్షాలు, ఇప్పుడు తమ వైఖరిని మార్చుకుని సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి. ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన కాకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం ఫ్లాట్ పెంపు ప్రతిపాదనకు ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే బహిరంగంగానే మద్దతు ప్రకటించడం జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటివరకు ఈ ప్రక్రియపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలక భాగస్వామ్య పక్షాలు సైతం ఇప్పుడు తమ వైఖరిని మార్చుకుని సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి., ముఖ్యంగా ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే బహిరంగంగానే 50 శాతం ఫ్లాట్ పెంపు ప్రతిపాదనకు మద్దతు ప్రకటించడం, ఇతర ప్రాంతీయ పార్టీలు పరోక్షంగా సమ్మతి తెలపడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కీలక రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒంటరిగా మిగిలిపోయే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గతంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయంటూ డీఎంకే, బీఆర్ఎస్ వంటి పార్టీలు గట్టిగా వ్యతిరేకించాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లుగా భావిస్తున్న ప్రో-రేటా .. అన్ని రాష్ట్రాలకు సమాన నిష్పత్తిలో 50 శాతం సీట్లు పెంచే ఫార్ములాపై ఈ పార్టీలలో సానుకూలత వ్యక్తమవుతోంది. ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచితే ఆ సంఖ్య సుమారు 814 లేదా 815కి చేరుతుంది. ఈ లెక్కన తమిళనాడు సీట్లు 39 నుంచి 58?59కి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సీట్లు 42 నుంచి 63కి ..తెలంగాణ 25?26, ఏపీ 37?38 , మహారాష్ట్ర సీట్లు 48 నుంచి 72కి, ఉత్తరప్రదేశ్ సీట్లు 80 నుంచి 120కి పెరుగుతాయి. ఏ రాష్ట్రానికీ ప్రస్తుతమున్న తినిధ్య వాటా తగ్గకపోవడంతో ప్రాంతీయ పార్టీలకు ఎలాంటి అభ్యంతరం లేకుండా పోయింది.సమాజ్‌వాదీ పార్టీ , డీఎంకే, ఎన్సీపీ, బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలకు సీట్ల పెంపు అనేది సంస్థాగతంగా పెద్ద ప్లస్ పాయింట్‌గా మారనుంది. ఒక నియోజకవర్గంలో ప్రస్తుతం 20 నుంచి 25 లక్షల మంది ఓటర్లు ఉండటంతో ప్రజాప్రతినిధులపై పనిభారం పెరిగిందని, 50 శాతం సీట్లు పెరిగితే తమ పార్టీలోని ద్వితీయ శ్రేణి నేతలకు ఎక్కువ టికెట్లు ఇచ్చే అవకాశం దక్కుతుందని ప్రాంతీయ పార్టీల అధినేతలు భావిస్తున్నారు. అందుకే, సుప్రియా సూలే స్వయంగా తమ బారామతి నియోజకవర్గ ఓటర్ల సంఖ్య 22 లక్షలకు చేరిన గణాంకాలను ఉదహరిస్తూ డీలిమిటేషన్ అవసరాన్ని సమర్థించారు.ఇదే తరహాలో ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ యాదవ్, తమిళనాడులో స్టాలిన్ వర్గాలు సైతం తమ రాష్ట్రాల వాటా తగ్గనంత వరకు ఈ బిల్లును అడ్డుకోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ మాత్రం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, ప్రస్తుతం ఉన్న 543 సీట్ల పరిధిలోనే పునర్విభజన జరగాలని పట్టుబడుతోంది. కాంగ్రెస్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడం వెనుక ప్రజా ప్రయోజనాల కంటే ఆ పార్టీ అంతర్గత రాజకీయ లెక్కలే ఎక్కువగా ఉన్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో సంస్థాగతంగా బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌కు, సీట్ల సంఖ్య 815కు పెరిగితే ఆ స్థాయిలో అభ్యర్థులను నిలబెట్టడం, ఎన్నికల వ్యయాన్ని భరించడం పెను సవాలుగా మారుతుంది. పైగా, దక్షిణాదిలో ఉన్న కొద్దిపాటి పట్టు కూడా జాతీయ స్థాయిలో పెరిగే సీట్ల ముందు చిన్నదిగా కనిపిస్తుందనే ఆందోళన ఆ పార్టీలో ఉంది. అయితే, కాంగ్రెస్ సొంత రాజకీయ ఇబ్బందుల కోసం మిత్రపక్షాలు తమ రాష్ట్రాలకు వచ్చే అదనపు సీట్ల అవకాశాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేవు.పార్లమెంటరీ గణాంకాల పరంగా చూస్తే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆర్టికల్ 368 ప్రకారం ఆమోదం పొందాలంటే లోక్‌సభలో హాజరై ఓటు వేసే వారిలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి లోక్‌సభలో 293 మంది సభ్యుల బలం ఉండగా, రాజ్యసభలోనూ మెజారిటీ ఉంది. దీనికి తోడు ఎన్సీపీ 8 మంది ఎంపీలు ,డీఎంకే 22 , సమాజ్‌వాదీ పార్టీ 37 , తృణమూల్ కాంగ్రెస్ 29 , వైసీపీ 4 వంటి పార్టీలు బిల్లుకు అనుకూలంగా ఓటు వేసినా లేదా ఓటింగ్‌కు గైర్హాజరైనా సభలో ఉన్న సభ్యుల సంఖ్య తగ్గి ఎన్డీఏకు మూడింట రెండొంతుల మెజారిటీ అత్యంత సులువుగా లభిస్తుంది. యితే, సీట్ల పెంపు వల్ల తమ రాష్ట్రాలకు అదనపు ప్రాతినిధ్యం, నేతలకు కొత్త రాజకీయ అవకాశాలు లభిస్తాయని భావిస్తున్న ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకునే స్థితిలో లేవు. ఒక కీలక రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో విపక్ష కూటమిలో ఏర్పడిన ఈ చీలిక బీజేపీకి బలమైన రాజకీయ అస్త్రంగా మారింది. మిత్రపక్షాలైన ప్రాంతీయ పార్టీలే కేంద్ర ప్రతిపాదనకు తలూపుతుండటంతో, కాంగ్రెస్ పార్టీ తన వ్యతిరేకతను కొనసాగిస్తే మహిళా రిజర్వేషన్లకు, ప్రజాస్వామ్య విస్తరణకు కాంగ్రెస్ అడ్డుపడుతోంది అనే ముద్ర పడే ప్రమాదం ఉంది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ తన పట్టును వీడి ఏకాభిప్రాయానికి వస్తుందా, లేక ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుందా అనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారింది.అంతేకాకుండా, మహిళా రిజర్వేషన్ బిల్లు నారీ శక్తి వందన్ అధినియం అమలు కూడా డీలిమిటేషన్‌తో ముడిపడి ఉన్నందున, ఈ బిల్లును వ్యతిరేకిస్తే మహిళా వ్యతిరేక ముద్ర పడుతుందనే భయంతో చాలా పార్టీలు మద్దతు పలకక తప్పని పరిస్థితి నెలకొంది. వెరసి, కాంగ్రెస్ ఎంతగా వ్యతిరేకించినా, ప్రాంతీయ పార్టీల సహకారంతో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ రాజ్యాంగ సవరణను పార్లమెంట్‌లో సునాయాసంగా పూర్తి చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

టాటా గ్రూప్‌లో ఒకవైపు ఆధిపత్య పోరు



ముంబై : టాటా గ్రూప్‌లో గత కొంత కాలంగా వివాదాలకు కేంద్రంగా నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇక్కడ ఇప్పటికే ఒకవైపు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్, అందులో మెజార్టీ వాటా ఉన్న టాటా ట్రస్ట్స్ మధ్య ఆధిపత్య పోరు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే నాయకత్వ సంక్షోభం నెలకొంది. ఈ గొడవల మధ్య టాటా సన్స్ లిస్టింగ్ ఇష్యూ ఉంది. టాటా సన్స్‌ను నిబంధనల ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ చేయాలని ఆర్బీఐ ఎప్పటినుంచో చెబుతున్నా దానిని పక్కనబెట్టి అనవసర వివాదాల్లో చిక్కుకుంటోంది. ఈ నేపథ్యంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి లిస్టింగ్ విషయమై టాటా సన్స్‌ను హెచ్చరించింది. ఈ మేరకు టాటా సన్స్ సీఎఫ్ఓ (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్) లేఖ రాసింది. ఇక్కడ అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్ (ఔఈఅ- ఐఒ) మార్గదర్శకాల్ని కచ్చితంగా పాటించాల్సిందేనని, లిస్టింగ్ కూడా ఇందులోకే వస్తుందని స్పష్టం చేసింది.ఇక్కడ నిబంధనలు, నియంత్రణా మార్గదర్శకాలకు సంబంధించి టాటా సన్స్ అక్టోబర్ 6న ఆర్బీఐని స్పందన కోరింది. ఈ నేపథ్యంలో తాజాగా నవంబర్ 16న ఆర్బీఐ నుంచి రెస్పాన్స్ అందుకుంది. ఔఈఅ- ఐఒ కింద వర్తించే నిబంధనలు, మార్గదర్శకాలు అన్నీ పాటించాలని ఆర్బీఐ సూచించింది. దీని ప్రకారం టాటా సన్స్ కచ్చితంగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కావాల్సిందేనని తేల్చిచెప్పింది. నవంబర్ 26న టాటా సన్స్ బోర్డు కీలక సమావేశం నిర్వహిస్తున్న తరుణంలో దానికి 10 రోజుల ముందుగా ఆర్బీఐ నుంచి లేఖ రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.వాస్తవానికి టాటా సన్స్ లిస్టింగ్‌కు సంబంధించి ఆర్బీఐ 2022, సెప్టెంబర్ 30న తొలిసారి ఆదేశాలు జారీ చేసింది. అప్పర్ లేయర్ జాబితాలో చేరిన కారణంగా లిస్టింగ్ కావాలని టాటా సన్స్ సహా మరికొన్ని కంపెనీలను ఆదేశించింది. అప్పుడు సుమారు 16 కంపెనీలను ఆర్బీఐ ఈ జాబితాలో చేర్చగా 14 కంపెనీలు విలీనం లేదా ఐపీఓల ద్వారా మార్కెట్లో లిస్ట్ అవ్వగా, సంఘ్వీ ఫైనాన్స్ పబ్లిక్ ఫండ్స్ తీసుకోకపోవడం వల్ల ఈ జాబితా నుంచి బయటికి వచ్చింది. ఇక ప్రస్తుతానికి టాటా సన్స్ ఒక్కటే మిగిలి ఉంది.ఆర్బీఐ ఈ జాబితాలో చేర్చినప్పటి నుంచి మూడేళ్లలోగా ఏ కంపెనీ అయినా లిస్టింగ్ కావాలి. దీనికి గడువు 2025 సెప్టెంబర్ 30 గానే ఉంది. కానీ ఇప్పటికే నాలుగేళ్లు దాటిపోయింది. ఈ క్రమంలోనే లిస్టింగ్ నుంచి తప్పించుకోవడానికి టాటా సన్స్ ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తోంది. తమ కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ లైసెన్స్ కూడా తిరిగిస్తామని దరఖాస్తు చేసుకుంది. దీనిని ఆర్బీఐ తిరస్కరించింది. ఇక్కడ బోర్డు లిస్టింగ్‌కు సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తున్నా, టాటా ట్రస్ట్స్ అధినేత నోయల్ టాటా దీనిని వ్యతిరేకిస్తున్నారు. టాటా సన్స్ లిస్టింగ్ అయితే గ్రూప్ వ్యాపార విలువలు దెబ్బతింటాయని, 30-40 వేల మంది వాటాదారులు చేరితే ఒత్తిడి ఉంటుందని చెబుతున్నారు. భవిష్యత్తులో లాభాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం రావొచ్చని, సేవా కార్యక్రమాలు పక్కదారి పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆర్బీఐ లేఖ నేపథ్యంలో మరి ఇప్పుడు టాటా సన్స్ లిస్టింగ్‌కు సంబంధించి ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూడాలి.

మూడు అగ్రనేతల భేటీ



ముంబై : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ , రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ గురువారం భేటీ కాబోతున్నారు. వచ్చే వారం జరగనున్న ఆసియా-పసిఫిక్ ఎకనమిక్ సమ్మిట్ సందర్భంగా ఈ ముగ్గురు ప్రపంచ నేతలు కలిసి చర్చలు జరపబోతున్నారు. చైనా టెక్ హబ్‌గా పేరొందిన షెంజెన్ నగరం దీనికి వేదిక కానుంది. ముగ్గురు అగ్రనేతలు కలవడం అనేది అరుదైన ఘట్టమే అయినప్పటికీ.. ఈ చర్చల వల్ల వచ్చే ఫలితం మాత్రం పెద్దగా ఉండకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి.గత ఏడాది అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం జరిగింది. అమెరికా సుంకాలు విధించగా.. చైనా కూడా ప్రతీకార సుంకాలు విధించింది. ఈ పరిస్థితుల్లో ట్రంప్ అమెరికా పర్యటనకు వెళ్లగా.. ఈ విభేధాలను పక్కనబెట్టి ఆయనకు జిన్‌పింగ్ సాదర స్వాగతం పలికారు. ట్రంప్ ఇప్పుడు మరోసారి చైనా పర్యటనకు వెళ్తున్నారు.అమెరికా, రష్యా మధ్య అణ్వాయుధ ఒప్పందం 'న్యూ స్టార్ట్' ఫిబ్రవరిలో ముగిసింది. ఈ ఒప్పందాన్ని మరో రెండేళ్లు పొడిగించాలని పుతిన్ కోరినప్పటికీ.. ట్రంప్ తిరస్కరించారు. దానికి బదులుగా చైనాను కూడా కలుపుకొని మరో కొత్త, మెరుగైన ఒప్పందాన్ని చేసుకుందామని ఆయన ప్రతిపాదించారు.అయితే అమెరికా, రష్యాల వద్ద చెరో 5 వేలకుపైగా అణ్వాస్త్రాలు ఉన్నాయి. చైనా దగ్గర 600 అణ్వాయుధాలు మాత్రమే ఉన్నాయి. అమెరికా, రష్యాతో పోలిస్తే తమ దగ్గర ఉన్న అణ్వాయుధాలు తక్కువ కావడంతో.. ఈ రెండు దేశాలతో అణు ఒప్పందం చేసుకోవడం పట్ల చైనా ఆసక్తి చూపడం లేదు.పుతిన్, జిన్‌పింగ్ మధ్య బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. 2013లో జిన్‌పింగ్ చైనా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వీరిద్దరూ ఇప్పటి వరకు 40 సార్లకుపైగా కలుసుకున్నారు. చైనా, రష్యా మధ్య బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మరోవైపు ట్రంప్, జిన్‌పింగ్ సైతం ఏడు సందర్భాల్లో భేటీ అయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జిన్‌పింగ్ వాషింగ్టన్ పర్యటనకు వెళ్లారు.డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో డీజిల్ కొనుగోలు కోసం ఒప్పందం చేసుకున్నారు. మాస్కోపై ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్.. భారీగా ఇంధనం ఎగుమతి చేయడానికి రష్యాకు అవకాశం ఇచ్చారు. రష్యా ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ దాడులు చేస్తుండటంతోనే ఇంధన ధరలు పెరుగుతున్నాయని ట్రంప్ ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ భేటీ అవుతుండటంతో.. తమ ప్రమేయం లేకుండానే ఉక్రెయిన్ ఒప్పందం గురించి చర్చ జరిగే అవకాశం ఉందని ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన చెందుతున్నారు.పసిఫిక్ మహా సముద్రం తీర ప్రాంత దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడం, ప్రాంతీయ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార కూటమి 1989లో ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో ఏర్పాటైంది. ఆస్ట్రేలియా, బ్రూనై, ఇండోనేసియా, న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, మలేసియా, థాయ్‌లాండ్, ఫిలిప్పీన్స్‌తోపాటు అమెరికా, కెనడా దేశాలు ఈ కూటమిలో వ్యవస్థాపక సభ్య దేశాలుగా ఉన్నాయి. 1991 నుంచి 1998 మధ్య చైనా, తైవాన్, హాంగ్‌కాంగ్, మెక్సికో, రష్యా, చిలీ, పెరూ, పాపువా న్యూ గినియా, వియత్నాం చేరడంతో సభ్య ఆర్థిక వ్యవస్థల సంఖ్య 21కి చేరింది.ంఖఇఅలో భారత్ సభ్యదేశం కాదు. ఈ కూటమిలో చేరేందుకు 1991లోనే భారత్ దరఖాస్తు చేసుకుంది. కానీ భారత్ హిందూ మహా సముద్ర ప్రాంత దేశమని, పసిఫిక్ మహాసముద్ర తీర ప్రాంత దేశం కాదనే సాకుతో చేర్చుకోలేదు. దీంతో ఈ కూటమి సమావేశాలకు అధిగా ఆహ్వానిస్తే తప్పితే భారత్ హాజరు కావడం లేదు. 2014లో ప్రత్యేక అతిథిగా ఈ సమావేశానికి హాజరు కావాలని జిన్‌పింగ్ తొలిసారిగా ఆహ్వానించారు. అయితే ప్రధాని మోదీ హాజరు కాలేదు. 2023లో అమెరికా అతిథ్యం ఇచ్చిన సదస్సుకు కూడా భారత్‌కు ఆహ్వానం అందింది. ఆ సదస్సులో మోదీకి బదులుగా వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ హాజరయ్యారు. సమావేశాలు 2026 నవంబర్ 16-18 తేదీల మధ్య చైనాలో జరుగుతుండగా.. ప్రధాని మోదీ దాదాపు అదే సమయంలో పిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరగనున్న ఏసియాన్-ఇండియా సదస్సుతోపాటు ఈస్ట్ ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా ఈ సదస్సులకు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ట్రంప్-జిన్‌పింగ్-పుతిన్ భేటీ కాబోతున్న షెన్‌జెన్, ఆసియాన్ సదస్సు జరగనున్న మనీలా నగరాల మధ్య దూరం 1200 కి.మీ. లోపే కావడం గమనార్హం.

యుద్ధంలోనూ ఓడినట్టేనా..?

మధ్యంతర ఎన్నికలు కాస్తదూరంగా ఉన్నప్పుడు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాదాపు ప్రతీరోజూ ఇరాన్‌ను అమెరికాతో కాళ్ళబేరానికి రాకపోతే దుంపనాశనం తప్పదని బెదిరించేవారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఆయన స్వరంలో మార్పువచ్చింది. అవి ముగిసేవరకూ ఇరాన్‌మీద కయ్యానికి కాలుదువ్వనని హామీ ఇచ్చారు, మాట నిలబెట్టుకున్నారు కూడా. ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి కనుక ఆయన మళ్ళీ భేరీలు మోగించాలి, రణనినాదాలు చేయాలి. కానీ, తిరిగి యుద్ధంలోకి దిగే, లేదా కొనసాగించే ఆలోచన తనకు లేదన్నట్టుగా ఆయన మాట్లాడుతున్నారు. తమ గల్ఫ్ మిత్రదేశాలు యుద్ధం వద్దంటూ అదేపనిగా ఒత్తిడిచేస్తున్నాయని, తాను కూడా కాలుదువ్వే ఆలోచనలో లేనన్నది ఆయన వ్యాఖ్యల సారాంశం. ఇదంతా మధ్యంతర ఎన్నికల ఫలితాల ప్రభావమే అన్నది ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. ట్రంప్ వీరంగాలను మిగతా ప్రపంచమంతా చేష్టలుడిగి చూస్తూంటే, అమెరికన్ ఓటరే ఆయనకు ముకుతాడు వేశాడు. ఇరాన్‌మీద తాము చేస్తున్నది యుద్ధం కాదనీ, అది ఎప్పుడు ముగుస్తుందో తెలియదని ఆ మధ్యన వ్యాఖ్యానించిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు కూడా ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుక్షణమే అది యుద్ధమేనని జ్ఞానోదయం కలిగింది. ఇరాన్‌తో పెట్టుకున్నందువల్లనే ఘోరంగా ఓడిపోయామని గోసపడ్డాడు ఆయన. వాన్స్ వ్యాఖ్యలు నిజమేనని అధ్యక్షులవారు కూడా ఒప్పుకుంటూనే, ఇరాన్‌పద్ద అణ్వాయుధాలు లేకుండా చేయడానికి యుద్ధం తప్పదం లేదని సమర్థించుకున్నారు. ట్రంప్, వాన్స్ మధ్య ఇరాన్ యుద్ధం అగాధాన్ని పెంచిందని, వాన్స్ తన రాజకీయ భవిష్యత్తు విషయంలో పునరాలోచనలో పడ్డారని, ఒకప్పుడు ట్రంప్ తరువాత కాబోయే అధ్యక్షుడు అనుకున్న ఈయన 2028 ఎన్నికల్లో పోటీచేయాలా వద్దా అన్న సంశయంలో మునిగితేలుతున్నారని వార్తలు విన్నాం. యుద్ధానికి దూరంగా జరుగుతూ ఇలా చేతులు దులిపేసుకుంటున్న వాన్స్‌ను ట్రంప్ ఇరాన్ చర్చల నుంచి తప్పించేసి, డెమోక్రాటిక్ పార్టీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో అవినీతి, నేరాలమీద పనిచేయమంటూ పంపేశారు. ఇరాన్‌ను అణ్వాయుధరహితం చేయడానికే యుద్ధమనీ, అది ఆగాలంటే ఇరాన్ దిగివచ్చి తనతో ఒప్పందం కుదర్చుకోవాలని మొన్నటివరకూ అంతగట్టిగా చెప్పిన ట్రంప్ ఇప్పుడు ఎలాంటి ఒప్పందం అవసరం లేదంటున్నారు. ఇరాన్‌కు చెందిన వందల బిలియన్ డాలర్లు, హోర్మూజ్ జలసంధి తన గుప్పిట్లోనే ఉన్నాయి కనుక, ఇరాన్ ఆర్థికవ్యవస్థ తనకు తానుగానే కుప్పకూలిపోతోంది కనుక యుద్ధం అవసరం లేకుండానే దానంతటదే దారికి వస్తుందంటున్నారు ఆయన. అన్ని సభల్లోనూ డెమోక్రాట్లకు ఆధిపత్యం కట్టబెట్టిన ఎన్నికల ఫలితాలే కాదు, సంప్రదాయ రిపబ్లికన్ ఓటర్లకు సైతం తనమీద మనసు విరిగిపోవడానికి ఇరాన్‌తో యుద్ధం, దాని పర్యవసానాలే కారణమని పలుసర్వేలు కూడా నిర్ధారించిన నేపథ్యంలో, మళ్ళీ ఆ జోలికి పోవద్దని ట్రంప్ అనుకొని ఉంటారు. గత పాలకుల మాదిరిగా ఎడతెగని యుద్ధాలు చేయనని, ఎవరి ప్రయోజనాలకోసమో అమెరికా సైన్యాన్ని, అమెరికన్ల కష్టార్జితాన్ని బలిపెట్టనని హామీ ఇచ్చి మరీ అధికారంలోకి వచ్చారు ట్రంప్. నోబెల్ పీస్ ప్రైజ్‌కు తనను మించిన అర్హులెవరూ లేరంటూ అది తనకు రానందుకు కూడా ఆగ్రహించారు, అలిగారు. ఇరాన్‌తో ఆయన యుద్ధం యావత్ ప్రపంచాన్ని తీవ్ర కష్టనష్టాల్లోకి నెట్టింది. 2018లో బరాక్ ఒబామా హయాంలో ఇరాన్‌తో కుదర్చుకున్న ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దుచేసిన ఆయన, గత ఏడాది జూన్‌లో ఇరాన్ మీద ఇజ్రాయెల్‌తో కలిసి తానూ బాంబులేశారు. ఆ దెబ్బతో ఇరాన్ అణుకార్యక్రమాన్ని సమూలంగా నాశనం చేశానని గొప్పలు చెప్పుకొని, ఎనిమిదినెలలు కూడా తిరక్కుండా మళ్ళీ అదే అణు కార్యక్రమం పేరిట యుద్ధం ప్రకటించారు. హోర్మూజ్ జలసంధిని మూసివేసిన ఇరాన్ ఇంధనధరలు పెరిగేట్టు చేసి ట్రంప్ కాళ్ళకింద సెగరాజేయడంతో ఎన్నికల్లో ఓడిన ఆయన ఇప్పుడు వెనకడుగువేయాల్సి వచ్చింది. యుద్ధం, ఒప్పందం రెండూ అక్కరలేదన్న ఈ వైఖరి సరైనది కాదు. యుద్ధం ఆపేయాలని ఆయన నిజంగానే అనుకుంటున్నపక్షంలో దౌత్యం ద్వారా మాత్రమే దానిని ముగించాలి. అందుకు ఇరాన్‌తో ఒప్పందం కుదర్చుకోవాలి.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం :మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ







- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట

మన మీ వార్త నవంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కొత్తగా మంజూరైన 2,740 చేయూత పెన్నన్లు.. నెలకు రూ.69.89 లక్షల ఆర్థిక భరోసా
కుడా చైర్పర్సన్, జిల్లా గ్రంధాలయ చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిషనర్ లతో కలిసి లబ్ధిదారులకు చేయూత పెన్షన్ ధ్రువ పత్రాల అందజేసిన మాజీ మంత్రి కొండా సురేఖ

జీడబ్ల్యూఎంసీ, నవంబర్ 17:

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే శ్రీమతి కొండా సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదలు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వివిధ వృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.
మంగళ వారం వరంగల్ లోని ఎల్ బి నగర్ లోని ఏ 1 కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ ధ్రువ పత్రాల అందజేత కార్యక్రమానికి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కుడా చైర్ పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ వెంకన్న లతో కలిసి పెన్షన్ పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేద కుటుంబాలకు పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు పెన్షన్లు కొండంత అండగా నిలుస్తున్నాయని, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు ఈ ఆర్థిక సహాయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొత్త పెన్షన్ల కోసం మొత్తం 3,675 దరఖాస్తులు అందగా, వివిధ కేటగిరీలకు చెందిన 2,740 మందికి ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు చేసిందని వెల్లడించారు. వీటి ద్వారా నెలకు రూ.69,89,840 మేర లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందనుందని తెలిపారు.
కొత్తగా మంజూరైన పెన్షన్లలో 733 దివ్యాంగులు, 1,704 వితంతువులు, 166 వివాహిత ఒంటరి మహిళలు, 22 అవివాహిత ఒంటరి మహిళలు, 98 నేత కార్మికులు, 17 తాటి గీత కార్మికులు ఉన్నారని వివరించారు.
అదేవిధంగా నియోజకవర్గంలో ఇప్పటికే 35,716 మంది వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులు చేయూత పెన్షన్లు పొందుతున్నారని తెలిపారు. వీరిలో 10,336 మంది వృద్ధాప్య పెన్షనర్లు, 14,549 మంది వితంతువులు, 4,613 మంది బీడీ కార్మికులు, 3,724 మంది దివ్యాంగులు, 1,433 మంది నేత కార్మికులు, 928 మంది ఒంటరి మహిళలు, 132 మంది తాటి గీత కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమ పాలనను ముందుకు తీసుకెళ్తోందని కొండా సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా మంజూరైన పెన్షన్ల మొత్తాన్ని ఈ నెల 19వ తేదీన నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు. అదే రోజు నుంచి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.
పెన్షన్లు మంజూరు కాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మరోసారి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన వారందరికీ పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.
అలాగే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. దరఖాస్తుల్లో ఏవైనా తప్పులు లేదా వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకోవాలని సూచించారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.
పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పూర్తి పారదర్శకతతో అత్యంత అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ..వరంగల్ జిల్లా వ్యాప్తంగా పేదలు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వివిధ వృత్తులపై ఆధారపడిన వారికి ప్రభుత్వం కొత్తగా 11,750 చేయూత పెన్షన్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇందుకోసం నెలకు రూ.2.09 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించనుందని పేర్కొన్నారు. మంజూరైన పెన్షన్ మొత్తాన్ని ఈ నెల 19వ తేదీన నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రత్యేకంగా 2,740 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయని, వీటి ద్వారా నెలకు రూ.69,89,840 ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందనుందని తెలిపారు. చేయూత పెన్షన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వారు గౌరవప్రదంగా జీవిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.
కుడా చైర్పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలతో పాటు పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహిస్తోందని తెలిపారు.
మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి అండగా నిలవాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీ నుంచి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబన, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని గుండు సుధారాణి పేర్కొన్నారు.
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి కొండా సురేఖ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం, వారి ఆర్థిక భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ నెల 19వ తేదీ నుంచి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనుండటం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక రక్షణ లభించడంతో పాటు, వారి భవిష్యత్తుకు భరోసా కలుగుతుందని తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కృషి చిరస్మరణీయమని మీసాల ప్రకాష్ అన్నారు.
జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో చేయూత పెన్షన్లను మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొత్తగా 2,740 మందికి పెన్షన్లు మంజూరు కావడం ద్వారా మరింత మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభించనుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, అదనపు కమిషనర్ ఇన్‌చార్జి సమ్మయ్య, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, ఎంహెచ్ డాక్టర్ రాజేష్, మాజీ కార్పొరేటర్ ఫుర్ఖాన్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో ఈ నెల 19వ తేదీ నుండి వైభవంగా లక్షదీపోత్సవం

- ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు వారం రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఉప్పల్, నవంబర్ 17 (మన మీ వార్త):

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఉప్పల్ భగాయత్‌లోని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో శ్రీ పరాభవ నామ సంవత్సర లక్షదీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 19వ తేదీ గురువారం నుంచి 25వ తేదీ బుధవారం వరకు వరుసగా ఏడు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణోత్సవాలు, రుద్రాభిషేకాలు, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.19 వ తేదీ గురువారం తొలిరోజు దీపారాధనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీ సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామివారి కల్యాణం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు.నవంబర్ 20, శుక్రవారం: శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి.నవంబర్ 21, శనివారం: తులసీ దామోదరుల కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు.



నవంబర్ 22, ఆదివారం: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతాయి.
నవంబర్ 23, సోమవారం: శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవంతో పాటు రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.నవంబర్ 24, మంగళవారం: జ్వాలాతోరణ కార్యక్రమం, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ జరుగుతాయి.
నవంబర్ 25, బుధవారం: చివరి రోజున అయ్యప్ప స్వామివారి మహా పడిపూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణతో లక్షదీపోత్సవాలు ముగియనున్నాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ విశ్వవిద్యా తీర్థ స్వామీజీ, శ్రీశ్రీ సద్గురు సోమయ్యన్ని లను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్తీక మాస పవిత్రతను చాటిచెప్పే ఈ లక్షదీపోత్సవంలో భక్తులు, స్థానిక ప్రజలు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాల కోసం మేకల మధుసూధన్ రెడ్డి 9959988001 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.



డిసెంబర్ నెలాఖరులోపు అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలి

- పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి
- పొలికపాడు జడ్పీహెచ్ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

గోపాల్‌పేట మండలం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.గోపాల్‌పేట మండలం పొలికపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని వేగవంతం చేసి డిసెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా తరగతి గదులను సిద్ధం చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత సమయంలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అలాగే పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో పాఠశాల సిబ్బంది, గ్రామ సర్పంచ్ బంగారయ్య, పీఆర్ ఏఈ భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

లక్ష్మణ్ చందా మండలానికి అభివృద్ధి పనుల కోసం భారీ నిధుల మంజూరు

లక్ష్మణ్ చందా, నవంబర్ 17(మీ వార్త)



లక్ష్మణ్ చందా మండలంలోని వడ్యాల్ గ్రామం వద్ద ఎస్సారెస్పీ కెనాల్‌పై గతంలో కూలిపోయిన బ్రిడ్జిని పునర్నిర్మించేందుకు ప్రభుత్వం రూ.66 లక్షలు మంజూరు చేయడం జరిగింది.
అదేవిధంగా రాచాపూర్ కెనాల్‌పై సూపర్ ప్యాసేజ్ బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం రూ.39 లక్షల 40 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.
ఈ నిధుల మంజూరుకు సహకరించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, ఈ ఎన్ సి రమేష్ బాబు కి, అలాగే ఈ నిధులను



మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ చూపిన నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ కూచాడి శ్రీహర్ రావు కి లక్ష్మణ్ చందా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కొండ్ర నరేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ నిధుల మంజూరుతో వడ్యాల్, రాచాపూర్ గ్రామాల ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, రైతులకు మరియు ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.
ప్రజా అవసరాలను గుర్తించి అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సహకరించిన నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు.

టోల్ ప్లాజా దాటితే ఇన్సూరెన్స్ చెక్...బీమా లేకుంటే రూ.10 వేల జరిమానా

మన మీ వార్త నవంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వాహన బీమా గడువు ముగిసినా, చెల్లుబాటు అయ్యే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోయినా గుర్తించేలా ఎన్‌హెచ్ఏఐ కొత్త పైలట్ వ్యవస్థను ప్రారంభించింది. ఢిల్లీలోని ముండ్కా టోల్ ప్లాజా వద్ద ఈ ప్రయోగం చేపట్టింది.
టోల్ ప్లాజా దాటిన కొద్ది నిమిషాల్లోనే వాహన యజమానులకు ఎస్ఎంఎస్ అలర్ట్‌లు పంపనున్నారు. ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని సూచించడంతో పాటు, మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించే అవకాశం ఉందని హెచ్చరించనున్నారు. జరిమానా రూ.10 వేల వరకు ఉండొచ్చు.

ఎల్ నీనో ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

లక్ష్మణ్ చందా,నవంబర్ 17 (మీ వార్త)



మండలంలోని చామన్ పల్లి గ్రామంలో రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉన్నందున తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చమన్ పెల్లి సర్పంచ్ ఐట్ల లక్ష్మి సుదర్శన్ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామంలోని వీధుల మధ్య మధ్యన ఉండే పాత బోరు బావులను గుర్తించి, వాటికి ఫ్లాషింగ్ మరియు మరమ్మత్తులు నిర్వహించడం జరిగింది. భూగర్భ జలాలు తగ్గిన ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని, ప్రజలు కూడా నీటిని పొదుపు పాటించి అందరికీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ
- 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తింపు
- ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌ల ద్వారా పక్కాగా దరఖాస్తుల నమోదు: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త నవంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా



అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత జిల్లా అధికారులతో పాటు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్.. పథకం అమలు, దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ, ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు.

కుటుంబ వివరాల నమోదు పక్కాగా ఉండాలి

రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల వివరాలు ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా ప్రీ-ఫిల్డ్ ఫారమ్‌ల రూపంలో ఉంటాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన వివరాలను పూర్తిచేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు అనంతరం ప్రింట్ అవుట్ తీసుకొని లబ్ధిదారుల సంతకాలు సేకరించి హార్డ్ కాపీలను భద్రపరచాలని ఆదేశించారు.

రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను ప్రత్యేక ఫారమ్‌ల ద్వారా సేకరించి, అర్హతలను పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఆధార్ ధ్రువీకరణలో అప్రమత్తంగా ఉండాలి

దరఖాస్తుల నమోదుకు ఆధార్ ఆధారిత ఓటీపీతో పాటు బయోమెట్రిక్ ధ్రువీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి క్యాంపులో బయోమెట్రిక్ పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు అందుబాటులో ఉంచడంతో పాటు ముందుగానే వాటి పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. ఆధార్ కార్డు ప్రతిపై సంబంధిత లబ్ధిదారుడి సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు.

నామినీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి

జీవిత బీమా పథకంలో నామినీ వివరాలు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారులు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొన్నప్పుడు వారికి కేటాయించే వాటాల మొత్తం 100 శాతం ఉండేలా చూడాలని సూచించారు. మైనర్లను నామినీలుగా పేర్కొన్న సందర్భంలో నిబంధనల ప్రకారం గార్డియన్ వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రత్యేక కౌంటర్ల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

ప్రజలు తమ నివాస ప్రాంతానికి కేటాయించిన ప్రత్యేక కౌంటర్లలోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒకే కుటుంబం నుంచి వేర్వేరు ప్రాంతాల్లో దరఖాస్తులు నమోదుకాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక జనాభా ఉన్న గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మేరకు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.

ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రత్యేక కౌంటర్లకు వచ్చే ప్రజలకు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నమోదు చేసేందుకు ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ, మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా స్థాయిల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీడబ్ల్యూఎంసీతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండలాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ పథకం ప్రయోజనం అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,మున్సిపల్ కమిషనర్ వెంకన్న,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, డియార్వో విజయలక్ష్మి,వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,సి పి ఓ చంద్రకళ,డిపివో కల్పన, డి సి ఎస్ వో కిష్టయ్య,డి యం సివిల్ సప్లై సంధ్యారాణి, కలెక్టరేట్ సూపరిండెంట్ రంజిత్ వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు .

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

చిలుకానగర్, నవంబర్ 17 (మన మీ వార్త):





పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ఒక వరంలా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్లు చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఉమ్మడి చిలకానగర్ డివిజన్ పరిధిలోని చిలకానగర్ ప్రాంతానికి చెందిన లలిత, కల్పన, ఆదినారాయణతో పాటు బీరప్పగడ్డకు చెందిన లక్ష్మణ్‌కు ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, బాధితులకు ఆపరేషన్ల నిమిత్తం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను త్వరితగతిన మంజూరు చేయించి బాధితులకు అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, జల్లి మోహన్, యాదగిరి పోచయ్య, బీరప్పగడ్డ భాస్కర్, బంటి గౌడ్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డ్ రద్దు... కార్పొరేట్ యాజమాన్యాలకులకే మేలు

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 17 (మన మీ వార్త)



ఇంటర్ బోర్డు రద్దు చేస్తూ పాఠశాల విద్యలో విలీనం వల్ల ప్రభుత్వ విద్య కంటే ప్రైవేట్ విద్య బలోపేతం అవుతుందని, రేవంత్ రెడ్డి హడావుడి నిర్ణయాలు మానుకోవాలని,తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో తీసుకువస్తున్న సంస్కరణలపై విద్యాశాఖ మంత్రి , సీఎం రేవంత్ రెడ్డి అన్ని విద్యార్థిసంఘాలు,విద్యావేత్తలు,మేధావులు,ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాలతో సమావేశం నిర్వహించి అభిప్రాయ సేకరణ నిర్వహించాలని, రాష్ట్రంలో విద్యారంగం పై ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోను ఎన్నికల మ్యానిఫెస్టోలో మండలానికో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి నేడు ఇంటర్ బోర్డును రద్దు చేసి పాఠశాల విద్యలో విలీనం చేస్తున్నట్లు హఠాత్తుగా ఎలాంటి అభిప్రాయాలు చర్చ లేకుండా ప్రకటించడం వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారనీ కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు జరిగే విధంగా ఈ నిర్ణయం ఉన్నదని,9,10 తరగతులకు కళాశాలల్లో అనుమతులు ఇస్తే ప్రైవేట్ కార్పొరేట్ ను ప్రోత్సహించినట్టేనని, దీనిపై పునర్ సమీక్ష చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఇంటర్ విద్య పాఠశాల విద్యలో విలీన ప్రక్రియపై ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ సమావేశానికి మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ,ఇప్పటికే పాఠశాల విద్యా గందరగోళంగా ఉందని సరిపడ తరగతి గదులు,మౌలిక సదుపాయాలు లేవని ఇప్పుడు పాఠశాల విద్యలో ఇంటర్ ను విలీనం చేయడం వల్ల సమస్యలు పెరిగే అవకాశం ఉందని,ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడం ద్వారా ఉన్న ప్రభుత్వ కళాశాల భవనాలల్లో ఏ విద్య ఉంటుంది..? ప్రభుత్వ పాఠశాలల్లో ఏ విధంగా ఇంటర్ తరగతుల నిర్వహణ చేస్తారు..? ఒకే చోట 1నుండి 12వ తరగతి వరకు తరగతుల నిర్వహణ కాబట్టి బోధన సిబ్బంది అర్హతలు ఎలా ఉండాలి ఈ విధానం హడావుడిగా తీసుకోవడం ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ వారికి మేలు జరుగుతుందని తప్ప ప్రభుత్వ విద్యకు నష్టం జరిగే అవకాశం ఉందని, ఓ వైపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు ఏ విధంగా ఉంటుంది వీటి ఏర్పాటు ద్వారా ఇప్పుడు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లకు నిర్వహణ ఏంటి అనే సందేహాలు విద్యార్థుల్లో వారి తల్లితండ్రుల్లో నెలకొందని వాటిపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలని,తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్ట్ లో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి,బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు, ప్రభుత్వ విద్య బలోపేతం పై అనేక మంచి విధానాలను విద్యా కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన ప్రభుత్వం రిపోర్ట్ ను పెండింగ్ లో పెట్టి నిరక్ష్యం చేస్తుందని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం, ప్రైవేట్ విద్యను అరికట్టడానికి సీఎం చర్యలు తీసుకోవాలని, మూడేళ్లుగా విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా విద్యార్థి సంఘాలకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా చర్చించకుండా నిర్లక్ష్యం చేశారని, తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యల పరిష్కారం కృషి చేస్తూ, విద్యారంగంలో తీసుకువచ్చే సంస్కరణలపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విద్యార్థి సంఘాలు, మేధావులు, విద్యావేత్తలతో, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలతో చర్చించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన మండలి అధ్యక్షులు సాయిని నవీన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, హరీష్, అస్వర్, నాయకులు రాంచరణ్, దుర్గాప్రసాద్, అమర్, శ్రీకాంత్, సిద్ధు, మహేష్, అరవింద్, సాయి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

- విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేసిన

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

భూపాలపల్లి నవంబర్ 17 (మీవార్త)



యువజన ఉత్సవాల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చిట్యాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.

కళాశాలలో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న అవంచ వైష్ణవి డ్రాయింగ్ విభాగంలో తన ప్రతిభను చాటుకుని జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. అదేవిధంగా డాన్స్ పోటీల్లో తిప్పని అంజలి మరియు ఆమె బృందం ద్వితీయ స్థానంలో నిలిచి రెండవ బహుమతిని సాధించారు.

ఈ సందర్భంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందుకోవడం విద్యార్థినులకు మరింత ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని అందించింది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీదేవి విజేత విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. అలాగే కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. యుగంధర్, వేముల రాజు మరియు కళాశాల అధ్యాపకులందరూ విజేత విద్యార్థినులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు జిల్లా స్థాయిలో బహుమతులు సాధించడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ రాధాకృష్ణ దేవాలయ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

- ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన మాజీ మంత్రి

- వైభవంగా తాడిపర్తి గ్రామంలో నూతన ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :







వనపర్తి జిల్లా న్యూస్ : గోపాల్‌పేట మండలం తాడిపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రాధాకృష్ణ దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులతో మాజీ మంత్రి ఆప్యాయంగా ముచ్చటించారు. గ్రామంలో నూతనంగా శ్రీ రాధాకృష్ణ దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ నంద గోపాల యాదవ సంఘం సభ్యులు, మాజీ ఎంపీటీసీ నక్క కృష్ణయ్య, అడ్డాకుల శంకరయ్య, గ్రామ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ రామచంద్రయ్య, బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ఉందేకోటి రాజు, నాగరాజు, కృష్ణయ్య, కందూరు చంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

SIR రోల్ అబ్జర్వర్ దాసరి హరిచందనను కలిసిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న

మన మీ వార్త నవంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జీడబ్ల్యూఎంసి , నవంబర్ 17:ఉమ్మడి వరంగల్ జిల్లా SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) రోల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి దాసరి హరిచందనను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మంగళవారం హన్మకొండలోని హరిత హోటల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.

SIR రోల్ అబ్జర్వర్ హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ డా. సత్య శారద

మన మీ వార్త నవందర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్, నవంబర్ 17 :ఉమ్మడి వరంగల్ జిల్లా SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) రోల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారిణి దాసరి హరిచందన గారిని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

హన్మకొండలోని హరిత హోటల్‌లో జరిగిన ఈ కలయికలో కలెక్టర్ డా. సత్య శారద గారు అబ్జర్వర్ హరిచందన గారికి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సీల హక్కుల సాధనకు నిరంతర పోరాటం చేస్తాం: కైరా యాదగిరి

- ఘనంగా బీజేపీ ఎస్సీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా పదాధికారుల సమావేశం
- నూతన కమిటీ ప్రకటన, నియామక పత్రాల అందజేత



జవహర్ నగర్, నవంబర్ 17 :(వార్త ప్రతినిధి)

సమాజంలో అణగారిన వర్గాలైన ఎస్సీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో అందే వరకు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు కైరా యాదగిరి స్పష్టం చేశారు.

మంగళవారం మేడ్చల్‌లో ఆయన అధ్యక్షతన బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా పదాధికారుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

అంబేద్కర్ ఆశయాలే మా మార్గదర్శకం:

ఈ సందర్భంగా కైరా యాదగిరి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పనిచేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేరవేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. విద్య, ఉద్యోగం, సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

రాజ్యాంగ చైతన్య యాత్రను విజయవంతం చేయాలి: దాసి నాగరాజు

ముఖ్య అతిథి దాసి నాగరాజు మాట్లాడుతూ, నవంబర్ 26న నిర్వహించనున్న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తలపెట్టిన 'రాజ్యాంగ చైతన్య యాత్ర' మరియు ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

ప్రతి కార్యకర్త ఒక రాజ్యాంగ రాయబారిగా మారి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ప్రకటన:

ఈ సమావేశంలో భాగంగా మేడ్చల్ రూరల్ జిల్లా ఎస్సీ మోర్చా నూతన కమిటీని ప్రకటించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులకు నియామక పత్రాలు అందజేసి అభినందించారు. పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగుల లక్ష్మయ్య, సుజాత, వేల్పుల సన్నీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు మంచాల మహేందర్, మరాటి బాబు, జిల్లా నాయకులు మరాటి చుక్కయ్య, జామ్ సుధాకర్, చంచల శివకుమార్, జిల్లా కార్యదర్శులు, పలువురు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబాబాద్‌లో జాబ్ మేళా మహబూబాబాద్, నవంబర్.17

మన మీ వార్త నవంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హైదరాబాద్‌లోని పవర్ లింక్ ఇన్‌ఫ్రా టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (కిర్లోస్కర్ ఇంజన్స్ లిమిటెడ్) సంస్థలో 20 సర్వీస్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి ఈ నెల 19న మహబూబాబాద్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఐటీఐ, డిప్లొమా, లేదా బీటెక్ ఉత్తీర్ణులై, 18 నుండి 28 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు ఇందుకు అర్హులు. ఎంపికైన వారికి హైదరాబాద్‌లో పోస్టింగ్‌తో పాటు నెలకు రూ. 15,000 వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ మరియు రూ. 6,000 టీఏ, డీఏ సదుపాయం ఉంటుంది. అభ్యర్థులకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు స్మార్ట్ ఫోన్ ఉండాలి.

ఆసక్తి గల వారు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ మరియు బ్యాంక్ ఖాతా వివరాలతో కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధికల్పనాధికారి కార్యాలయంలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నాచారం సెయింట్ పీటర్స్ పాఠశాల వద్ద అయ్యప్ప స్వాముల ఆందోళన

- విద్యార్థుల మతపరమైన మనోభావాలను దెబ్బతీయొద్దంటూ నిరసన.. ఎస్‌హెచ్‌ఓ జోక్యంతో సద్దుమణిగిన వివాదం

నాచారం, నవంబర్ 17 (మన మీ వార్త):

నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో అయ్యప్ప మాలధారణలో ఉన్న విద్యార్థుల పట్ల పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై వివాదం చెలరేగింది. ఈ ఘటనకు నిరసనగా అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులు, స్థానిక బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాఠశాల ఆవరణకు చేరుకుని యాజమాన్య వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్టారు.

అయ్యప్ప మాలధారణలో ఉన్న విద్యార్థుల మతపరమైన మనోభావాలను గౌరవించాలని, వారిని





ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించడం తగదని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

సమాచారం అందుకున్న నాచారం ఎస్‌హెచ్‌ఓ రఘునాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన చర్చల అనంతరం పాఠశాల యాజమాన్యం ఆందోళనకారుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చింది.

యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ లభించడంతో అయ్యప్ప స్వాములు, బీజేపీ నాయకులు తమ ఆందోళనను విరమించారు. దీంతో పాఠశాల వద్ద నెలకొన్న ఉద్రిక్తత సద్దుమణిగింది.ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, అయ్యప్ప స్వాములు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ తెలిపారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
- హెచ్చివి వ్యాక్సినేషన్, సాధారణ ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాలపై ప్రత్యేక శ్రద్ధ
- వైద్యాధికారులకు పలు సూచనలు చేసిన కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :





వనపర్తి టౌన్ న్యూస్ : రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ మహమ్మద్ ముషరాఫ్ అలీ ఫరూఖి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

మాతా శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అర్హులైన వారందరికీ అందించి 100 శాతం ఆన్లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. సిజేరియన్ ప్రసవాలను తగ్గించి వైద్యపరంగా సాధ్యమైన సందర్భాల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.అర్హులైన బాలికలందరికీ విద్యాశాఖ సమన్వయంతో హెచ్చివి వ్యాక్సినేషన్ అందించాలని, ప్రతి శిశువుకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని తెలిపారు. ఆర్బిఎస్కె కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, బరువు తక్కువగా ఉన్న పిల్లలను న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్లకు రిఫర్ చేయాలని సూచించారు.అదేవిధంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్ వంటి అసంక్రమిక వ్యాధుల గుర్తింపు, పరీక్షలు, చికిత్స, నెలవారీ ఫాలోఅప్ వివరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. మానసిక ఆరోగ్య సేవల కోసం టెలి మానస్ 14416 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వ్యాధుల పర్యవేక్షణకు సంబంధించిన వివరాలను ఐడీస్పీ పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు, టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయవ్యాధి బాధితులకు నాణ్యమైన వైద్యం, పోషకాహార కిట్లు అందించాలని తెలిపారు.రాబోయే తుపానులు, ఎల్‌నినో ప్రభావాలు, వాతావరణ మార్పుల కారణంగా తలెత్తే ఆరోగ్య సమస్యలపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మారుతీ నందన్ గౌడ్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ మంజుల, వివిధ ఆరోగ్య కార్యక్రమాల కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి చేయూత

- సబ్సిడీపై మూడు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు
- చేపల రవాణా, విక్రయాల్లో మత్స్యకారులకు శ్రమ, సమయం ఆదా
- మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వ ప్రాధాన్యత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :





నాగర్ కర్నూల్ జిల్లా న్యూస్ :కొల్లాపూర్ నియోజకవర్గంలో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.చిన్నంబావి మండలం కల్లూరు గ్రామానికి చెందిన మత్స్యకారులకు తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్సిడీపై మంజూరైన మూడు ద్విచక్ర వాహనాలను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...మత్స్యకారులు ప్రతిరోజూ చేపల విక్రయం, రవాణా కోసం ఎక్కువ దూరం ప్రయాణిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చేపలను మార్కెట్లకు తరలించే సమయంలో అధిక శ్రమ పడాల్సి వస్తోందని, వారి కష్టాలను గుర్తించి ప్రభుత్వం సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేస్తోందని వివరించారు.ఈ వాహనాల ద్వారా చేపల రవాణా, విక్రయాలు సులభతరమై మత్స్యకారులకు సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.మత్స్యకార సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అవసరమైన శిక్షణ, ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు...

పదేళ్ల నిరీక్షణకు తెర,23 కుటుంబాల్లో ఆనందం!

- 9వ వార్డులో నూతన పెన్షన్ మంజూరు పత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేసిన కౌన్సిలర్ విభూతి మహేశ్వరి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాలతో లబ్ధిదారులకు చేయూత
- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :



వనపర్తి టౌన్ న్యూస్ : పేదలు, వృద్ధులు, అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ కావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని 9వ వార్డు కౌన్సిలర్ విభూతి మహేశ్వరి అన్నారు.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 9వ వార్డులో నూతనంగా పెన్షన్లు మంజూరైన 23 మంది లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాలను కౌన్సిలర్ విభూతి మహేశ్వరి అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ విభూతి మహేశ్వరీ మాట్లాడుతూ... పదేళ్లుగా ఎదురుచూస్తున్న పెన్షన్ల కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి 9వ వార్డు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఇంటింటికీ వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాలు అందజేయడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తమ పదేళ్ల నిరీక్షణకు ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కౌన్సిలర్ విభూతి మహేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: వార్డు ఆఫీసర్ బాలకృష్ణ, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్ సాగర్, 8వ వార్డు మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ, మాజీ వార్డు మెంబర్ చీర్ల ఆంజనేయులు సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల రాములు, రాంజీ నాయక్, యువ నాయకుడు సాయి నాయక్, విభూతి బ్రహ్మయ్య, విభూతి ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

కన్నీటి కష్టాలకు కొండంత భరోసా..
నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు!

- ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు అండగా ప్రజా ప్రభుత్వం
- ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం
- ఆసరా కోసం ఎదురుచూసిన అభాగ్యుల జీవితాల్లో కొత్త ఆశలు
- తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ సహకార కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరితమ్మ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

గద్వాల జిల్లా న్యూస్ : రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ సహకార కార్పొరేషన్ చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సరితమ్మ అన్నారు.ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసరా





కోసం ఎదురుచూస్తున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు కొత్త ఆశలను నింపుతున్నాయని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారత, దివ్యాంగుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని కొనియాడారు. సంక్షేమం అనేది కేవలం పథకాల ప్రకటనలకే పరిమితం కాకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే నిజమైన ప్రజాపాలనకు అర్థం ఉంటుందని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధుల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించే చర్యలు వారికి కొత్త జీవన ఆశలను అందిస్తున్నాయని అన్నారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పేదల కళ్లలో ఆనందం, కుటుంబాల్లో సంతోషం, ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు నిండినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని సరితమ్మ ఆకాంక్షించారు....

కాంగ్రెస్ మేనిఫెస్టోను బుట్టదాఖలు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

- 420 హామీలు.. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- సింగిల్ విండో పదవులను చోరీ చేస్తూ ఓటు చోరీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది?
- రైతులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల్లో తీవ్ర జాప్యం
- మాజీ మంత్రి విమర్శలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

వనపర్తి టౌన్ న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు, ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ నవంబర్ 17న కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రతులను బుట్టదాఖలు చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల మేనిఫెస్టోకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో సమానమైన పవిత్రత ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. సహకార వ్యవస్థలో సింగిల్ విండో పదవులను కైవసం చేసుకుంటూ ఓటు చోరీ గురించి మాట్లాడటం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు.





రైతు సంక్షేమాన్ని విస్మరించారు...

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచారని నిరంజన్ రెడ్డి గుర్తుచేశారు. రైతుబంధు పథకం ద్వారా 11 విడతల్లో రూ.72,815 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ప్రస్తుతం రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, శ్రీశైలం జలాలను పూర్తిస్థాయిలో వినియోగించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రాజెక్టుల పనుల్లో జాప్యంపై ఆగ్రహం...

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని, మూడేళ్లు గడిచినా ఆశించిన పురోగతి లేదని విమర్శించారు. భూభారతి చట్టంలోని లోపాల వల్ల రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గతంలో కేసీఆర్ హయాంలో 46 వేల చెరువులను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు...

రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, పెన్షన్ల పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకునేలా నిధులు అందించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని, శ్రీశైలం జలాలను పంటల రక్షణకు వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, జగదీశ్వర్ రెడ్డి, నందిమల్ల అశోక్, కరుణశ్రీ, కృష్ణా నాయక్, రఘుపతి రెడ్డి, కురుమూర్తి యాదవ్, గంధం పరంజ్యోతి, వేణుగోపాల్ నాయుడు, మాణిక్యం, రాళ్ల కృష్ణయ్య, వనం రాములు, దిలీప్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, తిరుపతయ్య యాదవ్, బాలేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, దొడ్ల రాములు, దేవర్ల నరసింహ, మహేశ్వర్ రెడ్డి, పూరేందర్, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, రమేష్, నీలస్వామి, సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు...

శివాజీ బీడీ యాజమాన్యం చర్చలకు రావాలి. లేకపోతే ఆందోళన
జిల్లా వ్యాప్తంగా తీవ్రతరం చేస్తాం.బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న.

నిర్మల్ జిల్లా, నవంబర్17(మీ వార్త)

శివాజీ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు. మంగళవారం రోజున నర్సాపూర్ మండల్ రాంపూర్ శివాజీ బీడీ హెడ్ ఆఫీస్ ను వందలాదిమంది కార్మికులతో ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కే రాజన్న మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కై 9వ తేదీ నుండి కార్మికులు సమ్మె చేస్తున్న యాజమాన్యం చర్చలకు రాకపోవడం మొండి వైఖరి విడనాడి చర్చలకు రావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రెక్కలు ముక్కలు చేసుకొని బీడీ పై బతుకుతున్న బీడీ కార్మికులను నాసిరకమైన తునికాకుసరఫరా చేస్తూ నాణ్యమైన బీడీలు తీసుకురావాలని బీడీ కార్మికులను ఒత్తిడి చేస్తున్నారు. బీడీ కమిషన్ దారులు గంపలు సెంటర్కు తీసుకుపోయి



మేనేజర్కు అప్పజెప్పితే ఒక్కొక్క గంప నుండి రెండువేల నుంచి పదివేల వరకు బీడీ చాటు చేస్తూ దోపిడీకి గురి చేస్తున్నారు. చాటు చేసిన పదివేల బీడీకి యాజమాన్యం కూలీ తునికాకు కట్టించకుండా బీడీ కమిషన్ దారులను యాజమాన్యం దోచుకుంటా ఉన్నారు. నాణ్యమైన తునికాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుండి బీడీ కార్మికులు పని నిలుపుదల చేసి సమ్మె చేస్తా ఉంటే యాజమాన్యం చర్చలకు రాకపోవడం, మొండిగా వ్యవహరిస్తూ సిగ్గుచేటు విషయమని, అన్నారు. వెంటనే చర్చలకు వచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ సంబర్లు నెలకు 26 రోజుల పని దినములు పెంచుతూ రోజు వెయ్యి బీడీలకు తంబాకు కల్పించాలని ఈ సమస్యలను జఠలం చేయకుండా సానుకూలంగా చర్చలకు వచ్చి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న. ఉపాధ్యక్షులు ఆర్ రామ లక్ష్మణ్. జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎస్ గంగన్న.ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి. కె లక్ష్మి. సరోజన. గౌతమి. కళావతి. పోసవ్వ. శైలజ. స్రవంతి.కటకం గంగాధర్. కల్లూరు గంగాధర్. శివలింగం.సత్యం. నరేష్. రాజేందర్. బి నర్సయ్య. గంగాధర్. గోపి. భూమన్న.గంగన్న. తదితరులు పాల్గొన్నారు.

వంగర పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త నవంబర్17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

భీమదేవరపల్లి మండలం వంగర లోని పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆర్ట్ గ్యాలరీకి సంబంధించిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరిట నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

విజ్ఞాన కేంద్రంలోని ఫోటో గ్యాలరీ, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాలు, ప్రాంగణంలో నాటిన మొక్కలను, పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తయ్యాయని, ఆర్ట్ గ్యాలరీ లో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆర్ట్ గ్యాలరీకి సంబంధించిన పనులను ఆర్కిటెక్చర్ పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. ఆర్ట్ గ్యాలరీలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు, తదితర పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రాంగణంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. పనులు పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సృజన, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ రాజేష్, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు: చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

- కీసర సర్కిల్ పరిధిలో 2,500 మందికి నూతన పెన్షన్ ఉత్తర్వుల పంపిణీ
- దమ్మైగూడలో ఘనంగా కార్యక్రమం



జవహర్ నగర్, నవంబర్ 17 :(వార్త ప్రతినిధి)

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం దమ్మైగూడలోని సాయి భవాని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఘనంగా జరిగింది.

కీసర సర్కిల్ పరిధిలో కొత్తగా మంజూరైన 2,500 మంది లబ్ధిదారులకు ముఖ్య అతిథులుగా హాజరైన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

పేదలకు ఆర్థిక భరోసా కోసమే చేయూత...

ఈ సందర్భంగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వం చేయూత పెన్షన్లను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎవరైనా అర్హులై ఉండి ఇంకా పెన్షన్ అందకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల్లో ఎలాంటి రాజకీయ జోక్యం, సిఫారసులు ఉండవని, అర్హతే ఏకైక ప్రామాణికమని తేల్చి చెప్పారు.

ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, మేడ్చల్ నియోజకవర్గంలో అర్హులైన వారందరినీ గుర్తించి పెన్షన్లు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

లబ్ధిదారుల్లో సంతోషం...

పెన్షన్ ఉత్తర్వులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. నెల నెలా వచ్చే పెన్షన్ మొత్తం తమ కుటుంబ పోషణకు, మందుల ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్, దమ్మైగూడ, జవహర్ నగర్, చంద్రపురి కాలనీ, కీసర డివిజన్ల అధ్యక్షులు ముప్పు రామారావు, శాంతి కోటేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రామిడి స్వప్న విజయ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, కచ్చితంగా జరగాలి - ఎస్.ఐ.ఆర్ రోల్ అబ్జర్వర్ హరిచందన

మన మీ వార్త నవంబర్ 17 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



అర్హత కలిగిన ప్రతి ఓటరు తుది జాబితాలో ఉండే విధంగా, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియను నిర్వహించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్.ఐ.ఆర్ రోల్ అబ్జర్వర్ హరిచందన సంబధిత



అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ కు విచ్చేసిన రోల్ అబ్జర్వర్ హరిచందన, స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ తీరుతెన్నులను, అభ్యంతరాల వివరాలను బూత్ లెవల్ ఆఫీసర్లను (దీూా) అడిగి తెలుసుకున్నారు.

ఫామ్ 6, 7, 8 కొత్త దరఖాస్తులను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆరా తీశారు. విచారణలు (నమ్రుతీఅఅస్త్రం) నిర్వహించిన తీరును, ఇంటింటి సర్వే పర్యవేక్షణ వివరాలను పరిశీలించారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సేకరించిన వివరాలను, ఫీల్డ్ వెరిఫికేషన్ నివేదికలను సమీక్షించారు.

మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన లేదా రెండు చోట్ల ఓటు ఉన్న (ూాణణ) వారి పేర్లను జాబితా నుండి తొలగించేటప్పుడు నిబంధనలను కచ్చితంగా పాటించారా లేదా అని

ఇఆర్ఓ/ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గారిని అడిగి తెలుసుకున్నారు.

సూపర్-చెకింగ్ (ూబజూవతీ-ఎష్ట్రవషనిఅఅస్త్ర) లో భాగంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (జు=ా) ఆమోదించిన మరియు తిరస్కరించిన దరఖాస్తులను (కొత్త ఓటర్ల చేర్పులు, తొలగింపులు, మార్పులు) రోల్ అబ్జర్వర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, ఎస్.ఐ.ఆర్ లో భాగంగా మొదటి విడతలో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన మరియు రెండు చోట్ల ఓటు ఉన్న 51,073 మంది పేర్లు ూాణణ జాబితాలో ఉన్నాయని తెలిపారు. రెండో విడత నోటీసుల ప్రక్రియలో భాగంగా 962 మందిని అనర్హులుగా గుర్తించినట్లు వివరించారు. ఫామ్ 6, 7, 8 లకు సంబంధించి 5005 పెండింగ్ లో కలవని వాటిని త్వరగా ఎంక్వయిరీ చేయగలరని మరియు నోటీసుల పరిశీలన పూర్తి అయ్యిందని స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయి విచారణకు బూత్ లెవల్ ఏజెంట్లు (దీూా) కూడా హాజరయ్యారని, ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి కప్పుడు పూర్తి సమాచారం మరియు జాబితాను అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని ూాణణ జాబితాలను జు=ా, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు జిల్లా వెబ్‌సైట్‌లో కూడా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ అదనపు కలెక్టర్ లోకల్ (స్థానిక సంస్థలు) వైవి గణేష్ వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్ ఖిలా వరంగల్లు తహసీల్దార్ ఇక్బాల్
తదితరులు పాల్గొన్నారు.

షామీర్‌పేట చికెన్ సెంటర్ అసోసియేషన్ సమావేశం..
సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర నాయకులు

షామీర్‌పేట, నవంబర్ 17 (మన మీ వార్త):



షామీర్‌పేట పరిధిలో చికెన్ సెంటర్ యజమానుల సమస్యల పరిష్కారం, అసోసియేషన్ బలోపేతమే లక్ష్యంగా చికెన్ సెంటర్ అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు



జి. రాజు, ఉపాధ్యక్షుడు వరుణ్ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్థానిక చికెన్ సెంటర్ యజమానులతో వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వ్యాపారులందరూ ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకులు సూచించారు.అనంతరం రాష్ట్ర నాయకులతో కూడిన అసోసియేషన్ ప్రతినిధుల బృందం షామీర్‌పేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్థానిక సీఐని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి, చికెన్ సెంటర్ల నిర్వహణలో వ్యాపారులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశం, పోలీస్ అధికారితో జరిగిన భేటీ విజయవంతం కావడానికి సహకరించిన షామీర్‌పేట పరిధిలోని చికెన్ సెంటర్ యజమానులందరికీ రాష్ట్ర నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంపొందించుకోవాలి.తాసిల్దార్,ఎంపీడీవో



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (17):

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ సూచించారు.ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మంగళవారం మండల పరిధిలోని భోజ్యా తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభ త్రాగునీటి సమస్యను తాండవాసులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తహసిల్దార్ కమలాద్రి చారి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడారు.రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఇంటి ఆవరణలో పడే వర్షపు నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని తెలిపారు. నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేలా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతిరెడ్డి,సర్పంచ్ కవిత రమేష్,పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దూరదృష్టితోనే రైతులకు రికార్డుస్థాయి ధర



(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాల ఫలితంగా నేడు రైతులు పండించిన ధాన్యానికి రికార్డు స్థాయిలో ధర లభిస్తోందని రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్.భూపతి రెడ్డి అన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ అర్గుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

బోనస్‌తో..

సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుతో రైతులకు 7 రకాల ధాన్యాన్ని సాగు చేయాలని సూచించారని భూపతిరెడ్డి తెలిపారు. ఆ నిర్ణయం వల్ల ప్రస్తుతం ఆయా రకాల ధాన్యానికి మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ధర లభిస్తోందని తెలిపారు. ఆనాడు ప్రతిపక్షాలు చేసిన విమర్శలు, ఆరోపణలు అర్థరహితమని నేటి ఫలితాలు నిరూపిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ ధాన్యానికి రూ.2,461 మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తోందని, తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని పేర్కొన్నారు.

రైతులు తొందరపడి తక్కువ ధరకు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయించవద్దని, క్వింటాల్‌కు రూ.3,000 కంటే తక్కువ ధరకు ధాన్యం అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అర్గుల్ పీఏసీఎస్ ఛైర్మన్ గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజయ్ రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయిరెడ్డి,రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

786 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు మంజూరు







- గోపాలపేట, ఏదుల మండలాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

- ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ -- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గోపాలపేట, ఏదుల మండలాల్లో నూతనంగా మంజూరైన 786 చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను మంగళవారం గోపాలపేటలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోపాలపేట మండలంలో 527 మందికి, ఏదుల మండలంలో 259 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో సుమారు 38 వేల మంది పెన్షన్ లబ్ధిదారులకు ప్రతినెలా రూ.11 కోట్ల మేర ప్రభుత్వం అందిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 70 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా రూ.17 కోట్ల మేర చేయూత పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. తాజాగా జిల్లాలో మరో 8,500 మంది వరకు కొత్త పెన్షన్ లబ్ధిదారులు జాబితాలో చేరినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో అర్హతలను పరిశీలించిన అనంతరం నిజమైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు.

పెన్షన్ నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని, ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాల్లో దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీవో సుధీర్ రెడ్డి, ఇండస్ట్రీస్ శాఖ మేనేజర్ జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ రఘు, సర్పంచ్ కర్రోళ్ల స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకం అందించడమే ప్రభుత్వ లక్ష్యం







- రాష్ట్రంలో నెలకు రూ.114 కోట్ల అదనపు భారంతో 4.63 లక్షల కొత్త పింఛన్లు మంజూరు

- ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు

- కోటి 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం: శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

ఉప్పల్, నవంబర్ 17 (మన మీ వార్త):

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు అదనంగా రూ.114 కోట్ల ఆర్థిక భారాన్ని భరిస్తూ కొత్తగా 4.63 లక్షల పింఛన్లను మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు.మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలోని ఎస్‌వీఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి, జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, డిప్యూటీ కమిషనర్ ఆనంద్ తదితరులతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం తీపి కబురు అందించిందన్నారు. మేడ్చల్ జిల్లాలో కొత్తగా 25,558 మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం 4,278 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇందులో కాప్రా డివిజన్‌లో 1,271 మందికి, నాచారం డివిజన్‌లో 1,186 మందికి, ఉప్పల్ డివిజన్‌లో 1,821 మందికి పింఛన్లు మంజూరైనట్లు వివరించారు.ఈ నెల 19 నుంచి అమల్లోకి రానున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా కోటి 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ యజమానికి ఈ బీమా వర్తిస్తుందని, దురదృష్టవశాత్తు కుటుంబ యజమాని మరణిస్తే బాధిత కుటుంబానికి బీమా కింద రూ.5 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా అర్హులైన స్థానిక లబ్ధిదారులకే అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధికి ఇటీవల రూ.150 కోట్లు కేటాయించామని, భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఇంకా మంజూరు కాని అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్‌ను కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడుకుందామని, మిగతా సమయాల్లో పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని కోరారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

ఎర్రకుంటలో రూ.17 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం
పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్

- నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, నవంబర్ 17 (మన మీ వార్త):





ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం 21వ డివిజన్ ఎర్రకుంట ప్రాంతంలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలనే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులను చేపట్టారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మేడల మల్లికార్జున గౌడ్ మంగళవారం కాలనీవాసులతో కలిసి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు.కాలనీలో రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే అభివృద్ధి పనుల ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎర్రకుంట అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మేడల మల్లికార్జున గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టేకులపల్లి రామచంద్రరావు, మంగోలి శివ, ఎస్. వాసుదేవరావు, శ్రీధర్ లడ్డు, మాగ్నెట్ మల్లేష్, గొల్లూరి ప్రభాకర్, క్యాసగోని మల్లికార్జున్ గౌడ్, తండదా ఈశ్వర్, జబ్బార్, గీడి గణేష్, భాను, జూపల్లి, సాయి, పద్మ, శ్రవంతి, శోభ, శారద తదితరులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన సంక్షేమ పథకాల పండుగ!







- పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ భరోసా
- వనపర్తి నియోజకవర్గంలో నెలకు రూ.11 కోట్ల పింఛన్ల పంపిణీ
- గోపాలపేట, ఏదుల, రేవల్లి మండలాల్లో దాదాపు 1,100 మందికి కొత్త పింఛన్లు
- ఇందిరమ్మ బీమాతో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ
- కరువు పరిస్థితులపై రైతులు, ప్రజలు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : పేద కుటుంబాలకు సంక్షేమ భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామ గ్రామాన పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మంగళవారం గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్స్‌లో గోపాలపేట, ఏదుల మండలాలకు చెందిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే నూతన పింఛన్ మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రేవల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.ఈ మూడు మండలాల పరిధిలో దాదాపు 1,100 మందికి నూతన పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రతి నెలా సుమారు రూ.11 కోట్ల పింఛన్ సొమ్మును ప్రభుత్వం పంపిణీ చేస్తోందని తెలిపారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా...

ఇందిరమ్మ బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

కరువు పరిస్థితులపై రైతులు ఆందోళన చెందవద్దు...

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో కరువు ఛాయలు కనిపిస్తున్నాయని, రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులు, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే కరువు వచ్చిందంటూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రకృతి పరిస్థితులను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదన్నారు.నాటి ఎన్టీఆర్ ప్రభుత్వం నుంచి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు గత ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

పేదల జీవితాల్లో వెలుగులు నింపడం, రైతులకు అండగా నిలవడం, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, ఏదుల మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు సుల్తాన్, జిల్లా నాయకులు వాడల పర్వతాలు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

భక్తులకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు, అభివృద్ధికి ఆధ్యాత్మికత తోడు!







- పేదల తిరుపతి కురుమూర్తి క్షేత్రంలో అంగరంగ వైభవంగా ఉద్దాల మహోత్సవం
- 700 మంది పోలీసులతో పటిష్ఠ భద్రత, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు
- రూ.110 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్, ఘాట్ రోడ్డు నిర్మాణం
- మరో రూ.100 కోట్లతో అదనపు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
- భక్తుల సౌకర్యాలు, క్షేత్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎమ్ఆర్)

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త

దేవరకద్ర న్యూస్ :కురుమూర్తి క్షేత్రం: దక్షిణ తెలంగాణలో పేదల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామివారి ఉద్దాల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తుల గోవింద నామస్మరణలతో కురుమూర్తి గిరులు మారుమోగాయి. భక్తి పారవశ్యం, ఆధ్యాత్మిక శోభ మధ్య జరిగిన ఈ మహోత్సవం భక్తులకు కనుల పండువగా నిలిచింది. ఈసారి ఉత్సవాలకు సంబంధించి భక్తులకు కల్పించిన ప్రత్యేక ఏర్పాట్లు, పటిష్ఠ భద్రతా చర్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

భక్తుల సౌకర్యాలే ప్రాధాన్యం...జిఎమ్ఆర్ ప్రత్యేక చొరవ!

కురుమూర్తి స్వామివారి జాతర, ఉద్దాల మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారనే నేపథ్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎమ్ఆర్) ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జిల్లా కలెక్టర్, పోలీసు యంత్రాంగం, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. సుమారు 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు భక్తులకు తాగునీరు, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించారు.
వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయడం విశేషం. గతంతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, భద్రత, తాగునీరు, ఇతర సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా భక్తుల సౌకర్యాలను బాధ్యతగా భావించి ఎమ్మెల్యే తీసుకున్న చొరవను పలువురు అభినందిస్తున్నారు.

రూ.110 కోట్లతో కురుమూర్తి క్షేత్ర రూపురేఖల్లో మార్పులు!

ఉత్సవాల నిర్వహణకే పరిమితం కాకుండా కురుమూర్తి క్షేత్రాన్ని శాశ్వతంగా అభివృద్ధి చేయడంపైనా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించడం విశేషం. భక్తుల రాకపోకలకు మరింత సౌకర్యం కల్పించే లక్ష్యంతో సుమారు రూ.110 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్, ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం ద్వారా క్షేత్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.అదేవిధంగా ఆలయ పరిసరాల్లో భక్తులకు తాగునీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రాంతాల్లో నల్లాల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తులో పెరిగే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

మరో రూ.100 కోట్లతో అదనపు అభివృద్ధి ప్రతిపాదనలు!

కురుమూర్తి క్షేత్రాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మరో రూ.100 కోట్లతో అదనపు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయడం విశేషం. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే కురుమూర్తి క్షేత్రం మరింత అభివృద్ధి చెంది, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంది.

వెయ్యి రోజుల్లో రూ.1,034 కోట్ల అభివృద్ధి, సంక్షేమం!

దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో వెయ్యి రోజుల వ్యవధిలో రూ.1,034 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొంటున్న నేపథ్యంలో, కురుమూర్తి వంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన క్షేత్రాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

భక్తి.. అభివృద్ధి.. సేవే లక్ష్యంగా ముందడుగు!

ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కురుమూర్తి స్వామివారి ఉద్దాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న ప్రత్యేక చొరవ, భక్తులకు కల్పించిన సౌకర్యాలు, భవిష్యత్తు అభివృద్ధికి రూపొందిస్తున్న ప్రణాళికలు క్షేత్ర ప్రగతికి దోహదపడనున్నాయి.ఒకవైపు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ.. మరోవైపు కోట్లాది రూపాయలతో శాశ్వత అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ కురుమూర్తి క్షేత్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ప్రయత్నం ప్రశంసనీయంగా నిలుస్తోంది...

గోమాతను, స్త్రీని పూజించే భూమి పావనం : అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

సనాతన ధర్మంలో గోమాతను, స్త్రీని పూజించే భూమి పావనమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ అన్నారు. గోశాల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గోపాల్ బాగ్?లో గోపాష్టమి వేడుకలు నిర్వహించారు.

హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం..

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం వస్తుందన్నారు. ఇందూరు గోశాలకు దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఈ గోశాలకు సుమారు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. భవిష్యత్తులో గోశాలకు ఎటువంటి అవసరం ఉన్నా.. తాను ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోశాల కమిటీ అధ్యక్షుడు పవన్ కేడియా, ట్రస్ట్ అధ్యక్షుడు కైలాష్ గోయెంకా, కార్యదర్శులు మాస్టర్ శంకర్, కమల్ ఇనాని, కోశాధికారి ధన్?పాల్? శ్రీనివాస్, సీనియర్ ట్రస్ట్ మెంబర్ ప్రదీప్ జై భీమానీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటూరి దయానంద్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ధన్?పాల్? దత్తు, బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



'ఇందిరమ్మ టవర్స్'లో ప్లాట్ల కోసం విశేష స్పందన..: కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మన మీ వార్త న్యూస్) : నవంబర్ 17, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నగరంలోని నాగారం ప్రాంతం ఆర్‌జీకే కాలనీలో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్?లో ప్లాట్లకు విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్? ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. ఈ మేరకు 'ఇందిరమ్మ టవర్స్'కు డిసెంబర్? 5లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో..

నగర పాలక సంస్థ పరిధిలో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో సొంత ఇంటిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్? గుర్తుచేశారు. నిజామాబాద్ నగరంలోని ఆర్‌జీకే కాలనీలో 480 ప్లాట్ల కేటాయింపునకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ప్రతి ప్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులు కాగా, ఒక్కో ప్లాట్‌పై ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి లబ్ధిదారుడి వాటాగా తాత్కాలికంగా రూ.3.50 లక్షలు నిర్ణయించబడిందని, ప్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు.

అర్హ తలివే..

అర్హత కలిగిన దరఖాస్తుదారులను ముందుగా ఐడీ వెరిఫికేషన్ ద్వారా గుర్తించి, అనంతరం లాటరీ విధానంలో ఫ్లాట్ల కేటాయింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ లేని వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించని వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్ 5వ తేదీ లోపు మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

నైపుణ్య శిక్షణతో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు : డా. చిర్రా రాజు

హనుమకొండ నవంబర్ 17 (ముల్లేష్ మీ వార్త ప్రతినిధి) :



మహిళా విద్యార్థినులు ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డా. చిర్రా రాజు సూచించారు. హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహించనున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. చిర్రా రాజు మాట్లాడుతూ మహిళా శక్తి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినులు ఉద్యోగ నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. కళాశాలలోని లైబ్రరీ, సెమినార్ హాల్, హాస్టల్ తదితర సదుపాయాలు, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సంకినేని వెంకటయ్య మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్హతలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, ఉద్యోగ నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను గుర్తించి నిరంతరం నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.
మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత శిక్షణ ద్వారా కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉద్యోగ సాధనకు అవసరమైన ప్రాథమిక అంశాలపై అవగాహన పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకుని శిక్షణలో చురుకుగా పాల్గొనాలని, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా స్వావలంబన పొందాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఇన్‌చార్జ్ డా. కె. భాగ్యలక్ష్మి, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాకేష్ ల్యాదల్ల, ట్రైనర్ అనిల్ ప్రణయ్ కుమార్, డా. భవిత, డా. జోష్ణ, డా. సోమలింగం, డా. సుజాత, డా. పూజిత, డా. విజయ, డా. కవిత తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్ ఓల్డ్ బస్తీలో విద్యుత్ సమస్యలపై కాంగ్రెస్ నాయకుల క్షేత్రస్థాయి పరిశీలన

- రోడ్డుకు వేలాడుతున్న విద్యుత్ తీగలు, విరిగిన స్తంభాలను వెంటనే తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి

రామంతపూర్, నవంబర్ 17 (మన మీ వార్త):



రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామంతపూర్ బస్తీలో మంగళవారం నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో స్థానిక విద్యుత్ సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో డీఈ రవీందర్, ఏఈ మేఘనాథ్‌లతో కలిసి నాయకులు బస్తీలో పర్యటించి స్థానికంగా



నెలకొన్న విద్యుత్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా బస్తీలో పలు చోట్ల రోడ్డుకు అడ్డంగా, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించారు. అలాగే విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు, వంగిపోయిన స్తంభాలు, ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా రాకపోకలు సాగించే ప్రజలకు, చిన్నారులకు, వాహనదారులకు ప్రమాదకరంగా మారిన వేలాడే విద్యుత్ తీగలను తక్షణమే సరిచేయాలని కోరారు.
ప్రమాదకరంగా మారిన పాత, విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ తీగలను సక్రమంగా అమర్చాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు.
బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయడమే బస్తీబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముస్తాక్, నార్ల అశోక్, ఎండీ మతిన్, నరసింహ, నరేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన ఇంట్లో నాగుపాము కలకలం.. భయాందోళనలో కుటుంబం!

-ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితుల వేడుకోలు

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (17):



శిథిలావస్థకు చేరిన పెంకుటింట్లో నాగుపాము స్థావరం ఏర్పాటు చేసుకొని పిల్లలను పెట్టడంతో ఆ ఇంట్లో నివసించాలంటేనే భయంగా ఉందని రత్నాపూర్ గ్రామానికి చెందిన గొల్ల నాగేష్,పద్మ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారి ఇంట్లోకి నాగుపాము రావడంతో స్థానికులు అప్రమత్తమై



పామును చంపేశారు.అయితే,ఇంట్లోనే నాగుపాము స్థావరం ఏర్పాటు చేసుకొని పిల్లలను పెట్టడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పటికే ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరి నివాసానికి ఏమాత్రం అనుకూలంగా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు వాపోయారు.
ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నిత్యం భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని,నివాస సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్పందించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గొల్ల నాగేష్,పద్మ దంపతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

గోమారం సహకార సంఘం పునఃప్రారంభం

- ప్రభుత్వం ఆదేశాలు

- రైతుల చిరకాల కోరిక నెరవేరడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (17):



మండల పరిధిలోని గోమారం గ్రామంలో గతంలో రద్దయి శివ్వంపేట సహకార సంఘంలో విలీనమైన సహకార సంఘాన్ని తిరిగి మేజర్ గ్రామం గోమారంలో పునరుద్ధరించాలి రైతుల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో సంఘం పునఃప్రారంభానికి అనుమతి లభించడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు.1962-63లో 100 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సంఘం పరిధిలో పలు గ్రామాలు ఉండేవి.2004లో సొంత భవనం నిర్మించుకొని, కోట్లాది రూపాయల లావాదేవీలతో కొనసాగిన సంఘం 2006లో రద్దయింది.తిరిగి సంఘాన్ని పునరుద్ధరించడంతో పరిసర గ్రామాల రైతులకు సహకార సేవలు అందుబాటులోకి రానున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, గోమారం సర్పంచ్ కుమ్మరి హైమావతి,అంజనేయులు, శ్రీధర్ రెడ్డి,కామని శ్రీనివాస్,రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ఖానాపురం, నవంబర్ 17(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ శివారులో 30 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 8 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, ఐదు వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు శాఖల అధికారులను ఆదేశించారు.
పాఠశాల నిర్మాణంతో పాటు గ్రామస్తుల ఆరాధ్యదైవమైన శివాలయాన్ని కూడా నిర్మిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిషోర్, డీఎఫ్ఓ నికిత, ఆర్డీఓ ఉమారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, తహసీల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీఓ వనపర్తి అద్వైత, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం చైర్‌పర్సన్ వల్లె శ్రీనివాస్ యాదవ్, అశోక్ నగర్ సర్పంచ్ జాడి అచ్యుతం, ఏఎంసీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, సొసైటీ పర్సన్ దేవినేని వేణుగోపాల్ రావు, దుగ్గొండి సీఐ శంకర్ రావు, ఎస్ఐ రామ్మోహన్, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో ఘనంగా చిత్రలేఖనం పోటీలు

- విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు చిత్రలేఖనం పోటీలు

మీ వార్త నవంబర్ 17 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు ఆసక్తి కనబరచాలని సూచించారు.
ఈ చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వివిధ అంశాలపై అందమైన చిత్రాలను గీసి ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అతిథులు అభినందించారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాలనీలో ప్రాణాలతో చెలగాటం.. రోడ్డు మధ్యలో కొండల్లా మ్యాన్‌హోల్స్!

- జవహర్ నగర్‌లో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం - ప్రమాదాలకు నిలయంగా మారిన డ్రైనేజీ పనులు

జవహర్ నగర్, నవంబర్ 17 :(వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. కాలనీలో నిర్మించిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులు వాహనదారులకు మృత్యుశాపంగా మారాయి. కనీస ఇంజనీరింగ్ ప్రమాణాలు పాటించకుండా, రోడ్డుకు సరిగ్గా మధ్యలో దాదాపు రెండు అడుగుల ఎత్తులో సిమెంట్ దిమ్మెలతో మ్యాన్‌హోల్స్ నిర్మించి అధికారులు చేతులు దులుపుకున్నారు.

రాత్రివేళల్లో ప్రాణాంతకం:

రోడ్డు మధ్యలో కొండల్లా తేలి ఉన్న ఈ మ్యాన్‌హోల్స్ కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు కాలనీలో కనీసం వీధి దీపాలు కూడా సరిగ్గా వెలగకపోవడంతో రాత్రి సమయాల్లో వీటిని గుర్తించలేక పలువురు ద్విచక్ర వాహనదారులు ఢీకొని తీవ్ర గాయాలపాలవుతున్నారు.



పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు సైతం ఈ రోడ్డుపై నడవడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఆటోలు, కార్లు సైతం ఈ దిమ్మెలను తప్పించుకుంటూ వెళ్లాల్సి రావడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.
కాంట్రాక్టర్ల స్వార్థం కోసం, పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రమత్తులో ఉండటం వల్లే ఇలాంటి అసంపూర్తి, అస్తవ్యస్త నిర్మాణాలు జరిగాయని కాలనీవాసులు మండిపడుతున్నారు. ప్రజాధనం వృథా అవ్వడమే కాకుండా, ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ కార్యాలయ ముట్టడికి హెచ్చరిక:

"ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి అమాయకుల ప్రాణాలు పోయాక అధికారులు స్పందిస్తారా?" అంటూ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంటితుడుపు చర్యలు కాకుండా, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఈ ఎత్తయిన మ్యాన్‌హోల్స్‌ను తొలగించి రోడ్డును సమానంగా లెవెలింగ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
అంతేకాకుండా కాలనీలో వీధి దీపాలను వెంటనే బాగు చేయాలని, మ్యాన్‌హోల్ నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలందరినీ ఏకం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని స్థానికులు హెచ్చరించారు.

మట్టికి రూపమిచ్చే చేతులకు.. ప్రభుత్వ చేయూత కావాలి!

- మొల్లమాంబ సాహిత్య కీర్తికి విగ్రహ రూపం ఇవ్వాలి

- మండల కేంద్రాల్లో మహాకవయిత్రి విగ్రహాల ఏర్పాటు చేయాలి

- కుమ్మర వృత్తికి ఆధునిక సొబగులు.. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి

- విద్యుత్ కుండల తయారీ యంత్రాలు, మట్టి నిల్వకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావుకు కుమ్మర సంఘం నాయకుల వినతి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

వీపనగండ్ల మండల న్యూస్ : తెలుగు సాహిత్య చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు, తరతరాలుగా మట్టి వృత్తినే జీవనాధారంగా చేసుకున్న కుమ్మర కుటుంబాలకు ప్రభుత్వ అండదండలు అందించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు కోరారు. సాహిత్యానికి సేవ చేసిన మహనీయురాలికి గౌరవం దక్కాలని, సంప్రదాయ వృత్తిని నమ్ముకున్న కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మంగళవారం వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టీఆర్కెఎస్) పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండల కమిటీల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

మొల్లమాంబకు విగ్రహ రూపంలో సముచిత గౌరవం!

ఈ సందర్భంగా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాములు, గౌరవ అధ్యక్షుడు సూర్యవంశం వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యానికి ఆతుకూరి మొల్లమాంబ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సరళమైన తెలుగు భాషలో రామాయణాన్ని రచించి సామాన్య ప్రజలకు సైతం సాహిత్య మాధుర్యాన్ని చేరువ చేసిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని కొనియాడారు.అటువంటి మహనీయురాలి చరిత్ర, సాహిత్య ప్రతిభ భావితరాలకు తెలియాలంటే పానగల్, వీపనగండ్ల, చిన్నంబావితో పాటు రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మొల్లమాంబకు తగిన గుర్తింపు కల్పించడం ద్వారా సాహిత్య, సాంస్కృతిక చైతన్యాన్ని మరింత పెంపొందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.



మట్టి వృత్తికి ఆధునికత.. కుమ్మర కుటుంబాలకు ఆర్థిక భద్రత!



తరతరాలుగా సంప్రదాయ కుమ్మర వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని సంఘం నాయకులు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిని కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందించాలని కోరారు.కుండలు, ఇతర మట్టి వస్తువుల తయారీ కోసం విద్యుత్‌తో పనిచేసే ఆధునిక కుండల తయారీ చక్రాలు, అవసరమైన పనిముట్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిదారులు మట్టి నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని, కుమ్మర కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.

కుమ్మర యువతకు విద్య, ఉద్యోగాల్లో ప్రోత్సాహం!

కుమ్మర సామాజిక వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని నాయకులు కోరారు. సంప్రదాయ వృత్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే కుమ్మర సంఘాల అభివృద్ధికి, సామాజిక భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక, సాంకేతిక సహకారం అందితే సంప్రదాయ వృత్తికి పునరుజ్జీవం కలగడంతో పాటు అనేక కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని వివరించారు.

సాహిత్యానికి గౌరవం.. వృత్తికి భరోసా కల్పించాలి!

ంంఆతుకూరి మొల్లమాంబ మన సామాజిక వర్గానికే కాకుండా తెలుగు జాతికే గర్వకారణమని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆమెకు తగిన గౌరవం కల్పించడం, కుమ్మర వృత్తిని పరిరక్షించడం, ఆ వృత్తిపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక అభ్యున్నతికి చేయూతనివ్వడం వంటి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన కుమ్మర సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

కుమ్మరి మట్టికి రక్షణ.. ఎర్రకుంటకు పూర్వవైభవం!

- మురుగునీటి మళ్లింపునకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

- సంప్రదాయ కుమ్మరి వృత్తికి జీవం పోసేలా ప్రత్యేక చర్యలు

- కుంటలోని విలువైన మట్టిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాలతో క్షేత్రస్థాయి పరిశీలన

- కుంటను పరిశీలించిన స్థానిక కౌన్సిలర్లు, కుమ్మరి సంఘం నాయకులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 మీ వార్త :

వనపర్తి టౌన్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ కుమ్మరి వృత్తిదారుల జీవనాధారాన్ని కాపాడే దిశగా వనపర్తి పట్టణంలోని బాలనగర్ వద్ద ఉన్న కుమ్మరి ఎర్రకుంట పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కుంటలోకి చేరుతున్న మురుగునీటిని దారి మళ్లించడంతో పాటు, కుమ్మరులకు ఉపయోగపడే నాణ్యమైన మట్టిని కాపాడేందుకు చర్యలు ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్ వెంకటేష్, 13వ వార్డు కౌన్సిలర్ పరుశురాం, ఓబీసీ మోర్చా నాయకుడు మన్నెం కొండన్న, కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు ఎర్రకుంటను సందర్శించి అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మురుగునీటికి అడ్డుకట్ట.. మట్టికి మహర్దశ!





గాంధీనగర్ ఎస్సీ కాలనీ నుంచి నేరుగా కుమ్మరి ఎర్రకుంటలోకి చేరుతున్న మురుగునీటితో కుంటలోని మట్టి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని గుర్తించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా మురుగునీటిని ప్రత్యామ్నాయ మార్గంలోకి మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా కుంటలో మురుగునీరు చేరకుండా నివారించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కలుషితాన్ని అరికట్టవచ్చని నాయకులు పేర్కొన్నారు.

కుమ్మరుల జీవనాధారమైన మట్టికి రక్షణ!



తరతరాలుగా కుమ్మర కుటుంబాలు తమ సంప్రదాయ వృత్తికి అవసరమైన మట్టిని ఈ కుంట నుంచే సేకరిస్తున్న నేపథ్యంలో, అక్కడ లభ్యమయ్యే నాణ్యమైన మట్టిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు చేపడుతున్నారు. దీనివల్ల మట్టిని కలుషితం కాకుండా కాపాడటంతో పాటు సంప్రదాయ కుమ్మరి వృత్తికి అవసరమైన ముడిసరుకు అందుబాటులో ఉండే అవకాశం కలుగుతుందని నాయకులు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు వృత్తిదారులకు చేయూత!

ఎర్రకుంట పరిరక్షణ చర్యలు పూర్తిస్థాయిలో అమలైతే ఒకవైపు పరిసర ప్రాంతాల పర్యావరణానికి మేలు జరగడంతో పాటు, మరోవైపు కుమ్మర కుటుంబాలకు జీవనాధారమైన మట్టి సంరక్షణ సాధ్యమవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయ వృత్తులను కాపాడేందుకు ఇలాంటి చర్యలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో యువజన కాంగ్రెస్ నాయకులు నరసింహ, కొండన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు...

తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చెయ్యండి.

- ప్రత్యేక తెలంగాణ ఉద్యమ జ్వాలను రగిలించిన ఉద్యమకారులకు స్వరాష్ట్రంలో దక్కని గౌరవం

- ఈ నెల 22న ప్రారంభమయ్యే పాదయాత్ర కరపత్రం ఆవిష్కరించిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

భూపాలపల్లి నవంబర్17 మీ వార్త

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ జ్వాల ఎలా రగిలిందో, ఆ ఉద్యమానికి ఊపిరి పోసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. సకల జనుల సమ్మెతో, విద్యార్థుల ఆత్మబలిదానాలతో, ఉద్యోగుల పోరాటంతో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కదం తొక్కడంతో తెలంగాణ ఉద్యమ జ్వాల రగిలింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉద్యమకారులు నాడు వీధుల్లోకి వచ్చి కొట్లాడితేనే నేడు ప్రత్యేక తెలంగాణ వచ్చింది. కానీ ఆ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్రంలో దక్కాల్సిన గౌరవం దక్కలేదని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.



మంగళవారం హన్మకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ తమ్మల శోభరాణి చేపట్టనున్న పాదయాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ..నాడు తెలంగాణ ఉద్యమ జ్వాలను రగిలించింది ఉద్యమకారులే. నేడు ఆ ఉద్యమకారుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వారికి అధికారంలో వాటా లేదు, నీళ్లు, నిధులు, నియామకాలలో వాటా లేదు. ఇది అమరవీరుల ఆశయానికి తూట్లు పొడిచినట్లేనన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకురాలు శ్రీమతి తమ్మల శోభరాణి చేస్తున్న పోరాటం, ఈ పాదయాత్ర మరో ఉద్యమ జ్వాలను రగిలించే విధంగా ఉందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం నాడు పోరాటం – ఆత్మగౌరవం, అధికార పదవుల కోసం నేడు కదం తొక్కుదాం అనే ఆమె నినాదం ప్రతి ఉద్యమకారుడి గుండెల్లో మారుమోగాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రతోనైనా ప్రభుత్వం దిగివచ్చి, ఉద్యమకారులకు అధికారంలో వాటా, నీళ్లు, నిధులు, నియామకాలలో వాటా ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాం. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా ఈ పాదయాత్రలో పాల్గొని ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్ పోచం మైదాన్ రాణి రుద్రమదేవి విగ్రహం నుండి హైదరాబాద్ లోని అమరవీరుల స్మారక భవనం వరకు సాగే ఈ పాదయాత్రకు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా ఉద్యమ కారులు నరెడ్ల విజయ, కొడెపాక అన్నపూర్ణ, గిరిబోయిన రాధిక, ఇంజె బావన, జూపాక ఇందిరా, ప్రమాదదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..: కలెక్టర్ ఇలా త్రిపారి

· (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి) : నవంబర్ 17

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం అమలు కోసం దరఖాస్తుల స్వీకరణపై మంగళవారం కలెక్టరేట్?లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రతి కుటుంబం వినియోగించుకునేలా..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, అర్హత కలిగిన ప్రతి కుటుంబం వినియోగించుకునేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 19వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లను



పూర్తి చేయాలన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించబడుతుందని, కుటుంబంలో జీవనోపాధికి ప్రధానంగా ఆధారపడే వ్యక్తికి బీమా వర్తించేలా నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్నవారు..

18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన అర్హులైన వారు ఈ పథకం పరిధిలోకి వస్తారని, రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు, రేషన్ కార్డు లేని కుటుంబాలు సైతం ఈ పథకానికి అర్హులేనని కలెక్టర్? తెలిపారు. బీమా ప్రయోజనం పొందే వ్యక్తి ఒకరిని లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. అలా అయినప్పుడు బీమా మొత్తాన్ని తమకు నచ్చిన విధంగా పంపిణీ చేసే వివరాలను సైతం నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో నామినీలతో హాజరు కావాలని, నామినీ మైనర్ అయిన పక్షంలో అపాయింటీ రావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, భుజంగరావు, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, సీపీవో రతన్, ఇన్?ఛార్జి డీపీవో నాగరాజు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో ఎమ్మార్వో ఆంజనేయులు ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి సంరక్షణ కోసం గ్రామ సభ నిర్వహించారు

మనోహరాబాద్ నవంబర్ 17 మన మీ వార్త ప్రతినిధి

మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ రాము యాదవ్ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహిళ భవన ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.

గ్రామంలో గల అంగన్వాడి భవనము చుట్టు ప్రహరీ గోడ ఐటిసి కంపెనీ నిర్మిస్తామని హామీ ఇచ్చారని తెలిపారని గ్రామస్తుల సమక్షంలో తెలిపారు. చెరువులో ఉన్న బోరు గత మూడు సంవత్సరాలుగా వాడుకలో లేనందున ఆ యొక్క బోరును ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు తెలిపారు. బోరు వద్దకు కరెంటు రావడానికి మూడు స్తంభాలు అవసరమని తెలిపారు.ఈ విషయంపై కరెంట్ ఏఈతో మాట్లాడి సమస్యకు త్వరలో పరిష్కారం చేస్తామని తెలియజేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఎనిమిది మంజూరు కాగా మూడు కంప్లీట్ అయ్యాయని రెండు పనులు నడుస్తున్నాయి. మూడు క్యాన్సిల్ అయ్యాయని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. పశువర్ధన శాఖ అధికారి కమ్యూనిటీ తొట్టిలను నిర్మించుకోవాలని పశువులకు తన పొలంలో పశుగ్రాసం కొరకు పశువుల



సంరక్షణ కోసం ఎకరం పొలంలో పశు గడ్డి పెంచితే ప్రభుత్వం 14000 చొప్పున ప్రతి రైతుకు ఇస్తుందని అలాగే రైతులు వరి వేయవద్దని జీరో క్రాప్ ఉండాలని ప్రత్యామ్నాయ నీటిని తక్కువగా ఉపయోగపడే పంటలు మాత్రమే వేయాలని ఏలినో వలన రైతులకు నీటి సంరక్షణ పైన అవగాహన ప్రతి ఒక్క రైతుకు అవగాహన అవసరమని ఏఈఓ వ్యవసాయ శాఖ అధికారి వినోద్ తెలిపారు. ప్రతి ఇంటికి నల్లకు ఆన్ ఆఫ్ ట్యాబ్ వాడాలని సూచించారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నాలుగు ప్రారంభించామని అలాగే



బోర్ వెల్ రీఛార్జ్ రెండు ప్రారంభించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ వినోద్, ఆరోగ్యశాఖ పశు వర్ధన శాఖ అధికారులతో పాటు గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్ ఉపసర్పంచ్ బద్రి మాధవి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

మీ వార్త నవంబర్ 17 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

బాధితులకు అందుబాటులో ఉండాలి.ఫిర్యాదులపై వేగంగా ప్రాథమిక విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.పాత నేరస్థులు, షీటర్లు, గంజాయి కేసుల్లోని నిందితులపై నిరంతర నిఘా.

గ్లోబల్ జియోట్యాగింగ్ ద్వారా నేరస్థుల కదలికలను పర్యవేక్షించాలి

అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, సిబ్బంది విధులు, పెట్రోలింగ్ నిర్వహణ, కేసుల పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, కేసుల నమోదు విషయంలో ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రాథమిక విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు భరోసా కల్పిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. అలాగే పాత నేరస్థులు, నేరాలకు అలవాటు పడిన వ్యక్తులు, షీటర్లు, గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్లోబల్ జియోట్యాగింగ్ విధానం ద్వారా వారిని పర్యవేక్షిస్తూ, ప్రతి ఒక్కరినీ మ్యాపింగ్ చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు



గమనించాలని సూచించారు.

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు

ఈ తనిఖీలో నాగారం సీఐ నాగేశ్వరరావు, అర్వపల్లి ఎస్ఐ మధు సిబ్బంది ఉన్నారు.

విషవాయువుతో ఊపిరాడని జవహర్ నగర్.. ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం!

- డంపింగ్ యార్డ్ దుర్గంధంతో నరకయాతన

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫైర్

జవహర్ నగర్, నవంబర్ 17: (వార్త ప్రతినిధి)



జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న విషపూరిత గాలులు, భరించలేని దుర్గంధంతో జవహర్ నగర్, దమ్మాయిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు ఊపిరాడటం లేదని మేడ్చల్ శాసనసభ్యుడు చామకూర మల్లారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌లో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ నిర్వాహకులు శాస్త్రీయ పద్ధతులు పాటించకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్రమైన రోగాల బారిన పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలోనే శాస్త్రీయ చర్యలు:

ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని గుర్తు చేశారు. చెత్త క్యాపింగ్ పనుల కోసం రూ. కోట్ల నిధులు మంజూరు చేసి, శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేశామని తెలిపారు.

ఆ సమయంలో దుర్గంధం, కాలుష్యం గణనీయంగా తగ్గిందని, ప్రజలు కొంత ఊపిరి పీల్చుకున్నారని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా డంపింగ్ యార్డ్ సమస్యను ఏమాత్రం పట్టించుకోవడం లేదని మల్లారెడ్డి మండిపడ్డారు. కంపు వాసనతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నా, అనారోగ్యాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని విమర్శించారు.

చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, కంటి మంటలతో బాధపడుతున్నారని, రాత్రి పూట దుర్గంధం మరింత పెరిగి ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి శాస్త్రీయ పద్ధతిలో చెత్తను శుద్ధి చేసి, విషగాలుల బారి నుండి జవహర్ నగర్, దమ్మాయిగూడ ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

రూ. 4,000 పింఛన్ హామీని నిలబెట్టుకోవాలి:

ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కడం శోచనీయమని మల్లారెడ్డి అన్నారు. ఆసరా లబ్ధిదారులకు వెంటనే రూ. 4,000 పింఛన్ మంజూరు చేసి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులను మోసం చేయడం తగదని, ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పెంచిన పింఛన్ అమలు చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రణీత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఇద్దరు అరెస్ట్, ఐదుగురు పరార్

నవంబర్ 17 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



వెల్దుర్తి: మండలంలోని హస్తా లుపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకోగా, మరో ఐదుగురు అక్కడి నుంచి పరారయ్యారు.

పట్టుబడిన నిందితుల వద్ద నుంచి రూ.5,800 నగదు, రెండు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన నలుగురికి స్వచ్ఛభారత్ శిక్ష

- గంటపాటు పరిసరాలను శుభ్రం చేయాలని న్యాయస్థానం ఆదేశం

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 17 (మన మీ వార్త):



బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన నలుగురు వ్యక్తులతో స్వచ్ఛభారత్ పనులు చేయించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 16న కోడూరి నిఖిల్ (24), గడ్డపల్లి శ్రీనివాస్ (23),



యెడ్ల అన్వేష్ (24), బి. రోహిత్ (24), మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం నలుగురికి గంటపాటు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించవలసిందిగా పరిసరాలను శుభ్రం చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి హెచ్చరించారు.

ఆర్.జి. గార్డెన్ ఘనంగా ప్రారంభం

కాసిపేట, నవంబరు 17: (మన మీ వార్త మండల ప్రతినిధి)



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్‌లో డా. చందన దేవి గ్రాష్ట్ర.ణ.) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.జి. గార్డెన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవాపూర్ గ్రామ సర్పంచ్ సిడం రాందాస్ రిబ్బన్ కట్ చేసి గార్డెన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాపూర్ గ్రామాభివృద్ధిలో నూతన వ్యాపార సంస్థలు మరిన్ని ఏర్పడాలని, తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆకాంక్షించారు.

ఈ వేడుకలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మెట్ పల్లి దిశ దినపత్రిక విలేకరి లింగారెడ్డి సతీమణికి శస్త్ర చికిత్స

- పరామర్శించిన టీపీసీసీ సీనియర్ నాయకులు విజయ్ ఆజాద్...



మన మీ వార్త నవంబర్ 17 స్టేట్ కో ఆర్డినేటర్

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మెట్‌పల్లి దిశ రిపోర్టర్ కె.లింగారెడ్డి సతీమణి లావణ్యకు ఈ నెల 6న శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కీ "శే, మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు - జ్యోతక్క ల కుమారుడు టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మంగళవారం లింగారెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఖాలిద్,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు,అడ్వకేట్ సురభి అశోక్, టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి దశరథం తదితరులు పరామర్శించారు.

శబరిమలలో తిరుపతి తరహా మెగా ప్రాజెక్టు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమలలో తిరుమల-తిరుపతి తరహాలో భారీ మౌలిక వసతుల ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ప్రకటించారు. శబరిమలకు వచ్చే అయ్యప్ప భక్తులకు సమగ్రమైన రీతిలో అత్యాధునిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ మెగా ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం (సియాల్) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శబరిమల యాత్రికుల సహాయ కేంద్రాన్ని (ఫెసిలిటేషన్ సెంటర్) ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కేరళలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. అయ్యప్ప భక్తులు శబరిమలలో దర్శనం ముగిసిన వెంటనే వెనుదిరగకుండా, రాష్ట్రంలోని ఇతర ప్రముఖ ఆలయాలను కూడా సందర్శించేలా ఒక ప్రత్యేక నెట్‌వర్క్‌ను రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రణాళిక ద్వారా శబరిమలకు వచ్చే భక్తుల సంఖ్య సుమారు 50 శాతం మేర పెరిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శబరిమల దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల కల్పనపై ప్రస్తుతం కొనసాగుతున్న మండల పూజా సీజన్ ముగిసిన తర్వాత ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వృశ్చిక మాసం సీజన్ ప్రారంభానికి ముందే అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని, పంబ, సన్నిధానంలలో స్వయంగా సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. మరోవైపు, కొచ్చి విమానాశ్రయంలోని డొమెస్టిక్ అరైవల్ టెర్మినల్ సమీపంలో 5,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ భక్తులకు ఎంతో ఉపయుక్తంగా మారనుంది. ఇక్కడ శబరిమలకు నేరుగా వెళ్లే కేరళ ఆర్టీసీ బస్సుల కోసం ప్రత్యేక బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ బస్సు సర్వీసులను కూడా ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. దీంతో పాటు డిమాండ్‌కు అనుగుణంగా చార్టర్డ్ బస్సులు, హెలికాప్టర్ బుకింగ్ కౌంటర్, ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు హెల్ప్ డెస్క్, ప్రసాదం కూపన్ కౌంటర్లను ఇక్కడ అందుబాటులో ఉంచారు. వీటితో పాటు ప్రీపెయిడ్ ట్యాక్సీ బుకింగ్, శాకాహార భోజన శాల, ఎయిర్ కండిషన్డ్ విశ్రాంతి గదులు, ఉచిత వైఫై, విమానాల రాకపోకలను ఎప్పటికప్పుడు తెలియజేసే ఫ్లైట్ ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లే వ్యవస్థను కూడా భక్తుల కోసం ఏర్పాటు చేశారు. దేశ, విదేశాల నుంచి విమానాల్లో వచ్చే అయ్యప్ప భక్తులకు ఈ కేంద్రం ద్వారా ప్రయాణం మరింత సులభతరం కానుంది.

విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి



తల్లిదండ్రులైన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల మధ్య ఉన్న అనుబంధంపై తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రేమను వ్యక్తపరచడం, అనుభవించడం అనే అంశంపై ఆయన ఒక రాజకీయ ప్రకటనను విడుదల చేస్తూ, దానికి సంబంధించి ఒక ఆలయ శిల్పం ఫొటోను జతచేశారు. సోనియా గాంధీ జీవిత అనుభవాలతో రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సోమవారం రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. భోజనం చేసే ప్రతిసారీ తన తండ్రి రాజీవ్ గాంధీ ఒళ్లో తల్లి సోనియా గాంధీ కూర్చునేవారని రాహుల్ పేర్కొన్నారు. "ప్రతి రోజూ భోజన సమయంలో నాన్న ఉండేవారు, నాన్న ఒళ్లో అమ్మ కూర్చునేది" అని రాహు ల్ అనడంతో, వేదికపై ఉన్న సోనియా గాంధీ కాస్త ఇబ్బందిగా నవ్వారు. సాధా రణంగా ఇతర కుటుంబాల్లో ఇలాంటి దృశ్యాలు కనిపించవని ఆ తర్వాత తనకు అర్థమైందని, చిన్నతనంలో ఇది సాధారణ విషయమే అనుకుని ఒక స్నేహితుడిని వారి తల్లిదండ్రుల గురించి కూడా అలాగే ప్రశ్నించానని రాహుల్ వివరించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు, చర్చలు మొదలయ్యాయి. ఈ పరి ణామాలపై స్పందించిన రాహుల్ గాంధీ, మంగళవారం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. పవిత్ర నందిపై శివపార్వతులు కలిసి ఆసీనులైనట్లు ఉన్న ఒక పురాతన ఆలయ శిల్పం చిత్రాన్ని ఆ పోస్ట్‌కు జతచేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పందిస్తూ.. "బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుల హృదయాల్లో భయం, కోపం, విద్వేషం గూడుకట్టుకున్నాయి. అవి వారిని ప్రేమను అనుభూతి చెందకుండా, వ్యక్తపరచకుండా అడ్డుకుంటున్నాయి. ఒక నిజమైన హిందువుగా వారిని ఈ వలయం నుంచి విముక్తులను చేయడం నా బాధ్యత. తద్వారా వారు కూడా తమ జీవితాల్లో అద్భుతమైన ప్రేమ, అనుబంధాల సౌందర్యాన్ని, ఆనందాన్ని అనుభవించడం ప్రారంభిస్తారు... సత్యం శివం సుందరం" అని పేర్కొన్నారు.

భారత్ లో భారీ పెట్టుబడులకు అమెజాన్ సై..

భారత్‌లో పర్యావరణహిత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను విస్తరించేందుకు ప్రముఖ అంతర్జాతీయ ఈ-కామర్స్, క్లౌడ్ సేవల దిగ్గజం అమెజాన్ భారీ ప్రణాళికను ప్రకటించింది. 2030 నాటికి దేశంలో అదనంగా మరో 7 బిలియన్ డాలర్లను (సుమారు రూ.58 వేల కోట్లకు పైగా) గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే భారత్‌లో పునరుత్పాదక ఇంధన ఒప్పందాల కోసం 4 బిలియన్ డాలర్లను కేటాయించిన సంస్థ, తాజా నిర్ణయంతో తన విస్తరణను మరింత వేగవంతం చేయనుంది. తద్వారా దేశంలో కర్బన రహిత విద్యుత్‌ను అత్యధికంగా కొనుగోలు చేస్తున్న కార్పొరేట్ సంస్థలలో ఒకటిగా అమెజాన్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఇప్పటికే కేటాయించిన 4 బిలియన్ డాలర్ల నిధుల్లో భాగంగా, మొత్తం 934 మెగావాట్ల (వీఐ) సంయుక్త సామర్థ్యంతో కూడిన నాలుగు సరికొత్త విండ్, సోలార్ ప్రాజెక్టులను అమెజాన్ ప్రకటించింది. వీటిలో కర్ణాటకలో 234 మెగావాట్ల భారీ విండ్ ప్రాజెక్ట్‌తో పాటు మరో 200 మెగావాట్ల హైబ్రిడ్ విండ్-సోలార్ ప్రాజెక్ట్ ఉన్నాయి. ఇందులో 234 మెగావాట్ల విండ్ ప్రాజెక్ట్ ఆసియాలోనే అమెజాన్ చేపట్టిన అత్యంత భారీ పవన విద్యుత్ ఒప్పందం కావడం విశేషం. వీటితో పాటు మధ్యప్రదేశ్‌లో 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్, రాజస్థాన్‌లో 200 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నారు.

అడ్డ గూడూరు గురుకుల పాఠశాలలో విద్యార్థినుల పై వంట మనిషి లైంగిక వేధింపులు







- ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం
- వంట మనిషి శ్రీరాముల వెంకన్న పై పోక్సో కేసు

మన మీ వార్త నవంబర్ 17 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో వంట మనిషిగా పనిచేస్తున్న శ్రీరాముల వెంకన్న (55) విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు రావడం, ఈ విషయంపై ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై తల్లిదండ్రులు ఆగ్రహం చేశారు. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థినులు బాధితులుగా ఉన్నట్లు తెలుస్తోంది

స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన శ్రీరాముల వెంకన్న గత మూడు నెలలుగా అడ్డ గూడూరు కు చెందిన గురుకుల పాఠశాల మెస్ కాంట్రాక్టర్ సోమన్న ద్వారా గురుకుల పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో విద్యార్థినులతో అసభ్యంగా మాట్లాడుతూ, అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయని అతని ప్రవర్తనతో విసిగిపోయిన విద్యార్థినులు ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా ప్రిన్సిపాల్ సరైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విద్యార్థినులు శనివారం తమ తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేశారు. ఆగ్రహించిన తల్లిదండ్రులు మంగళవారం పాఠశాలకు చేరుకుని ప్రిన్సిపాల్ ను నిలదీసేందుకు ప్రయత్నించగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బయటి వారిని లోపలికి అనుమతించక పోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పాఠశాల లోపలికి అనుమతించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం అందడంతో ఈ ఘటన ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందని దీంతో అధికారులు స్పందించి విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు పాఠశాలకు చేరుకుని తల్లిదండ్రులు తో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ప్రిన్సిపాల్, విద్యార్థినుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు అడ్డగూడూరు పోలీసులు వెంకన్న పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఘటనపై భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారి డీసీవో సుధాకర్ రెడ్డి, రామన్నపేట సీఐ ఎం. రవి, స్థానిక తహసీల్దార్ శేషగిరిరావు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించిన అనంతరం బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా అడ్డగూడూరు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు వివరాలను వెల్లడిస్తూ నిందితుడిపై ఫోక్స్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు. బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన గురుకుల పాఠశాలలో ఇలాంటి ఆరోపణలు రావడం, ఫిర్యాదు చేసినప్పటికీ ప్రిన్సిపాల్ సకాలంలో స్పందించలేదనే విమర్శలు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విద్యార్థినుల భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా సమగ్ర విచారణ జరిపి, ఘటనకు బాధ్యులైన వారితో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై నా కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్

నవంబర్17(మన మీవార్త తుంగతుర్తి ప్రతినిధి)

- బాధితులకు అందుబాటులో ఉండాలి.
- ఫిర్యాదులపై వేగంగా ప్రాథమిక విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.
- పాత నేరస్థులు, షీటర్లు, గంజాయి కేసుల్లోని నిందితులపై నిరంతర నిఘా.
- గ్లోబల్ జియోట్యాగింగ్ ద్వారా నేరస్థుల కదలికలను పర్యవేక్షించాలి.

సూర్యాపేట జిల్లా అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, సిబ్బంది విధులు, పెట్రోలింగ్ నిర్వహణ, కేసుల పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, కేసుల నమోదు విషయంలో ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రాథమిక విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు భరోసా కల్పిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. అలాగే పాత నేరస్థులు, నేరాలకు అలవాటు పడిన వ్యక్తులు, షీటర్లు, గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్లోబల్ జియోట్యాగింగ్ విధానం ద్వారా వారిని పర్యవేక్షిస్తూ, ప్రతి ఒక్కరినీ మ్యాపింగ్ చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.



ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు.

ఈ తనిఖీలో నాగారం సీఐ నాగేశ్వరరావు, అర్వపల్లి ఎస్ఐ మధు సిబ్బంది ఉన్నారు.

భారత్-ఆసియాన్ బంధం మరింత బలోపేతం

మనీల (ఫిలిప్పీన్స్): ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని బలోపేతం చేయడంతోపాటు ప్రపంచ ఆర్థికాభివృద్ధికి పరస్పర సహకారం ఎంతో అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దేశాల మధ్య పోటీ కంటే సహకారానికే ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. భారత్, ఆసియాన్ దేశాలు కలిసి పనిచేస్తే ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని శాంతి, స్థిరత్వానికి కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని అభిప్రాయపడ్డారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన క్వాడ్ సమావేశం, 23వ భారత్-ఆసియాన్ సదస్సుల్లో పాల్గొన్న ఆయన ప్రాంతీయ సహకారం, భద్రత, వాణిజ్యం, సాంకేతికత, పెట్టుబడులపై తన ఆలోచనలను వెల్లడించారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో భారత్ కీలక భాగస్వామిగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

ఇండో-పసిఫిక్‌కు క్వాడ్ భరోసా

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా సభ్య దేశాలుగా ఉన్న క్వాడ్ కూటమి కేవలం నాలుగు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని మోదీ పేర్కొన్నారు. మొత్తం ఇండో-పసిఫిక్ ప్రాంతానికి విశ్వసనీయమైన పరిష్కారాలను అందించడమే కూటమి లక్ష్యమని వివరించారు. సముద్ర భద్రత, విశ్వసనీయ సరఫరా గొలుసులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక రంగాల్లో క్వాడ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భారత్ ఈ కూటమిని నిర్మాణాత్మకమైన, విశ్వసనీయ భాగస్వామ్యంగా పరిగణిస్తోందని స్పష్టం చేశారు. 2007లో నాలుగు దేశాల అధికారులు తొలిసారిగా మనీలాలో సమావేశమయ్యారని, 2017లో ఇదే నగరంలో క్వాడ్ చర్చలు తిరిగి ప్రారంభమయ్యాయని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు 2026లో మరోసారి మనీలాలో సమావేశం కావడం చారిత్రక మైలురాయిగా అభివర్ణించారు. గత ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు నాలుగు దేశాల విదేశాంగ మంత్రులు ఐదుసార్లు సమావేశం కావడం పరస్పర నిబద్ధతకు నిదర్శనమన్నారు. క్వాడ్ తదుపరి దశలో మరింత స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు.

భారత్-ఆసియాన్ బంధం మరింత బలోపేతం

ప్రపంచం వరుస సంక్షోభాలను ఎదుర్కొంటున్న ప్రస్తుత



తరుణంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య సహకారం మరింత అవసరమని మోదీ అన్నారు. 23వ భారత్-ఆసియాన్ సదస్సులో మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు ప్రాంతాలకు అంతర్జాతీయంగా ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు. శాంతి, స్థిరత్వం, పరస్పర విశ్వాసం ఆధారంగా భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఆసియాన్ సదస్సు ఇతివృత్తమైన 'నావిగేటింగ్ అవర్ ఫ్యూచర్ టుగెదర్' (మన భవిష్యత్తును కలిసి నిర్మించుకోవడం) ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు ఎంతో అనువైనదని పేర్కొన్నారు. భారత్, ఆసియాన్ దేశాలు సమన్వయంతో పనిచేస్తే ప్రాంతీయంగా ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా అధిగమించవచ్చన్నారు.

యాక్ట్ ఈస్ట్ పాలసీతో కొత్త అవకాశాలు

భారత్ అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానం ఆసియాన్ దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందని ప్రధాని తెలిపారు. గతంలో సాంస్కృతిక, చారిత్రక సంబంధాలకే పరిమితమైన భాగస్వామ్యం ఇప్పుడు డిజిటల్ సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి విస్తృత రంగాలకు విస్తరించిందన్నారు. 2014 నుంచి భారత్, ఆసియాన్ దేశాల మధ్య ప్రజా సంబంధాలను పెంపొందించేందుకు 100కు పైగా కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. దాదాపు 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులను చేపట్టడంతోపాటు నైపుణ్యాభివృద్ధి కోసం 10 వేలకు పైగా స్కాలర్‌షిప్‌లు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు ఇరు ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు.

పర్యాటకం, రవాణాకు ప్రాధాన్యం

భారత్, ఆసియాన్ దేశాల మధ్య రవాణా, పర్యాటక రంగాల్లోనూ గణనీయమైన పురోగతి సాధిస్తున్నట్లు మోదీ తెలిపారు. భారత్ నుంచి ఆసియాన్‌లోని తొమ్మిది దేశాలకు నేరుగా విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రజల మధ్య రాకపోకలు పెరగడం వల్ల పర్యాటకం, వాణిజ్యం, సాంస్కృతిక సంబంధాలకు మరింత ఊతం లభిస్తోందన్నారు. ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల అభివృద్ధి ఒకదానికొకటి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఆసియాన్ ఐక్యతకు, ప్రాంతీయ వ్యవహారాల్లో ఆ సంస్థకు ఉన్న కేంద్ర స్థానానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఆసియాన్ దేశాలకు మోదీ కీలక ప్రతిపాదనలు

భారత్-ఆసియాన్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రధాని మోదీ పలు ప్రతిపాదనలు చేశారు. ఆసియాన్ దేశాల పర్యాటకులకు ఉచిత ఈ-వీసాల సౌకర్యం కల్పించడం, దీర్ఘ కాలిక సముద్ర సహకార ప్రణాళిక రూపొందించడం, అణు శక్తి సాంకేతికతలో పరస్పర సహకారం, కీలక ఖనిజాల రంగంలో భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాలను ప్రతిపాదించారు. విద్య, యువజన మార్పిడి, పర్యాటకం, ఇంధనం, ఆధునిక సాంకేతికత, సముద్ర భద్రత వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరించాలని సూచించారు. ఈ ప్రతిపాదనలు రెండు ప్రాంతాల మధ్య ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలకు కొత్త దిశను చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సింగపూర్‌తో పెట్టుబడులు.. సెమీకండక్టర్లపై చర్చలు

మనీలాలో పర్యటన సందర్భంగా సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే అంశాలపై చర్చించారు.

సమ్మక్క సాగర్‌కు ఎన్వోసీపై కదలిక!

-మొదటిపేజీ తరువాయి

చేరుకున్నారు. అక్కడ ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయితో సమావేశమయ్యారు. బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతించడంతో పాటు, ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతుల విషయంలోనూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశముందని, ఈ నేపథ్యంలో గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఛత్తీస్‌గఢ్ పరిధిలో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి సంబంధించిన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ ఎన్వోసీ ఎందుకు కీలకం?

గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ఎన్వోసీ కీలకంగా మారింది. బ్యారేజీలో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేసినప్పుడు ఏర్పడే బ్యాక్‌వాటర్ ప్రభావంతో ఛత్తీస్‌గఢ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నది ఆ రాష్ట్ర అభ్యంతరం. అందువల్ల ముంపు ప్రభావంపై స్పష్టత, బాధిత ప్రాంతాలకు పరిహారం, పునరావాసం వంటి అంశాలు అనుమతుల ప్రక్రియలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సమావేశంలో రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గతంలోనూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు వివరాలను వివరించి ఎన్వోసీ కోరారు. తాజాగా ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలతో అనుమతుల ప్రక్రియ ముందుకు కదులుతుందన్న ఆశాభావం తెలంగాణ ప్రభుత్వం వ్యక్తం చేస్తోంది.

ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంలో కీలక అంశాలు

సమ్మక్క సాగర్ ప్రాజెక్టును తాలుత కాంతనపల్లి వద్ద నిర్మించాలని ప్రతిపాదించారు. ఆ ప్రాంతంలో సుమారు 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అప్పట్లో అంచనా వేశారు. భద్రతా మౌలిక



సదుపాయాలతో పాటు 17 ఆదివాసీ గ్రామాలపై ప్రభావం పడే అవకాశాన్ని గుర్తించి, ముంపును తగ్గించే ఉద్దేశంతో బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. బ్యారేజీలో పూర్తి స్థాయి నీటిమట్టం ఉన్నప్పుడు ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదని అధ్యయనంలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ నివేదికను జులై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించారు. అధ్యయనం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వం కోరిన రూ.9.88 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది.

6.94 టీఎంసీల నిల్వ సామర్థ్యం

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తి స్థాయి నీటిమట్టం వద్ద ఈ బ్యారేజీ నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరవు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించుకోవడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. సమ్మక్క సాగర్ ద్వారా గోదావరి జలాలను మళ్లించి ఎస్సారెస్పీ రెండో దశ కింద సుమారు నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రామప్ప--పాకాల లింక్ కెనాల్ ద్వారా మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించింది.

ఎన్వోసీ వస్తే ప్రయోజనాలు

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీతో పాటు అవసరమైన ఇతర అనుమతులు లభిస్తే సమ్మక్క సాగర్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. దీంతో గోదావరి జలాలను సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు, ప్రతిపాదిత ఆయకట్టు స్థిరీకరణకు మార్గం సుగమమవుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా జరిగిన ముఖ్యమంత్రుల భేటీతో ఈ ప్రక్రియలో పురోగతి సాధిస్తుందా, ఎప్పటిలోగా అనుమతులు లభిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

కోటి కుటుంబాలకు బీమా భరోసా

-మొదటిపేజీ తరువాయి

కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న బీమా పథకాలను సమన్వయం చేసి ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని పథకాల కింద అందుతున్న రూ.2 లక్షల జీవిత బీమా మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నవంబర్ 19 నుంచి నమోదు ప్రక్రియ

ఇందిరమ్మ బీమా పథకంలో లబ్ధిదారుల నమోదు ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఒకేసారి నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 20 నుంచి 30 వరకు దరఖాస్తుల సేకరణ చేపట్టనున్నట్లు కేబినెట్ ప్రకటించింది. ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలకు ముందుగానే సమాచారం అందించేందుకు నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాల్లో దండోరా ద్వారా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.

కుటుంబంలో ఒకరికి బీమా రక్షణ

కుటుంబంలో ఒకరే సంపాదించే వ్యక్తి ఉంటే ఆ వ్యక్తికి బీమా వర్తింపజేస్తారు. ఒకటి కంటే ఎక్కువ మంది సంపాదించే కుటుంబాల్లో ఎవరికి బీమా వర్తింపజేయాలనేది కుటుంబ సభ్యులు నిర్ణయించుకునే అవకాశం కల్పించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బీమా మొత్తాన్ని అందుకునేందుకు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చు. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేస్తే వారికి అందాల్సిన వాటాలను కూడా నిర్ణయించుకునే వెసులుబాటు ఉంటుంది. దరఖాస్తుల్లో బీమా పొందే వ్యక్తి, నామినీల వివరాలను అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు

ఇందిరమ్మ బీమాతోపాటు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చీరల పంపిణీని నవంబర్ 19న సిద్దిపేట సభలో సీఎం ప్రారంభించనున్నారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అర్హులైన మహిళలందరికీ చీరలు అందేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. చీరలను అన్ని జిల్లాలకు ముందుగానే తరలించి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని సూచించారు.

నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

బీమా పథకంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. గ్రామస్థాయిలో దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉంచాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. చీరల పంపిణీ విషయంలోనూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన మహిళలకు అందకుండా ఎలాంటి పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. పంపిణీలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాత బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు

ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా వేర్వేరుగా అమలవుతున్న జీవిత, ప్రమాద బీమా పథకాలను సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే బీమా సౌకర్యం పొందుతున్న లబ్ధిదారులు కొత్త విధానంలో నష్టపోకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా కొన్ని పథకాల ద్వారా అందుతున్న ప్రమాద బీమా ప్రయోజనాలను యథాతథంగా కొనసాగిస్తూ, జీవిత బీమా మొత్తాన్ని పెంచే విధంగా సమగ్ర విధానం రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సిద్దిపేట సభకు భారీ ఏర్పాట్లు

నవంబర్ 19న సిద్దిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఈ సభలో రెండు కీలక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. సభ విజయవంతం కావడంతోపాటు బీమా నమోదు, చీరల పంపిణీ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా సజావుగా సాగేందుకు మంత్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం సూచించింది.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా లక్ష్యం

కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితులు ఉంటాయి. ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులు, రోజువారీ కూలీలు, గ్రామీణ ప్రాంతాల్లో జీవనం సాగించే కుటుంబాలకు సామాజిక భద్రత అవసరం. ఇలాంటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా అందించడం ద్వారా ఆపద సమయంలో ఆర్థిక చేయూత అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అయితే పథకం అమలులో లబ్ధిదారుల ఎంపిక, నమోదు, నామినీల వివరాల సేకరణ, బీమా క్లెయిమ్‌ల పరిష్కారం వంటి అంశాలు కీలకం కానున్నాయి.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలను ఒకేసారి ప్రారంభించడం ద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రకటనలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ, ప్రతి అర్హురాలైన మహిళకు చీర అందినప్పుడే ఈ కార్యక్రమాల లక్ష్యం నెరవేరుతుంది.

రియల్ ఎస్టేట్ సంస్థలపై రెరా కొరడా - పలు కంపెనీలకు జరిమానా

నిబంధనలు ఉల్లంఘించిన పలు రియల్ ఎస్టేట్ సంస్థలకు రెరా అధికారులు జరిమానా విధించారు. సనాలి ఐటీ పార్క్ సంస్థకు రూ.25 లక్షల జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. మంచిరేవులలోని రెరా నమోదు లేని 'సనాలి ది ఎడ్జ్' ప్రాజెక్టుకు సంబంధించి ప్రకటనలు, ప్రచారం, బుకింగ్‌లు, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని, రెరా నమోదు పొందే వరకు ఎలాంటి విక్రయ కార్యకలాపాలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

10.85 శాతం వడ్డీ చెల్లించాలి

ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం వల్ల కొనుగోలుదారు బుకింగ్‌ను రద్దు చేసుకున్నప్పటికీ, నగదు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో కొనుగోలుదారు చెల్లించిన రూ.17 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని శ్రీ ఆదిత్య స్కేర్స్ సంస్థను రెరా ఆదేశించింది. నిర్ణీత వ్యవధిలో నిర్మాణం పూర్తి చేయకపోవడంతో కొనుగోలుదారు చెల్లించిన రూ.41.85 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని త్రిపుర కన్ స్ట్రక్షన్స్ సంస్థకు రెరా ఆదేశాలు జారీ చేసింది. సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేయని వాసవి రియల్టర్స్ సంస్థకు జరిమానా విధించింది. కొనుగోలుదారు చెల్లించిన 49.50 లక్షలపై 2025 ఫిబ్రవరి 7 నుంచి ఫ్లాట్‌ను అప్పగించే వరకు సంవత్సరానికి 10.85 శాతం వడ్డీ చెల్లించాలని ఆదేశించింది. ఎస్‌వీఎం ఆదిత్య హోమ్స్ సంస్థ



కొనుగోలుదారు చెల్లించిన రూ.27.16 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. మియాపూర్‌లోని అరైన్ ఎమరాల్డ్ ప్రాజెక్టులో ఫ్లాట్ నంబర్ 502ను కొనుగోలుదారుకు తక్షణమే అప్పగించాలని అరైన్ ఇన్‌ఫ్రా సంస్థను ఆదేశించింది. ఒప్పందం ప్రకారం ఫ్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయకపోవడం, కొనుగోలుదారుకు స్థలాన్ని అప్పగించక పోవడం, నగదు తిరిగి చెల్లిస్తామని చెక్కులు జారీ చేసినప్పటికీ చెల్లించకపోవడంతో బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు జరిమానా విధించిందిన రెరా కొనుగోలుదారు చెల్లించిన రూ.7 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఇంటి కొనుగోలుదారుల నుంచి భారీ మొత్తంలో అడ్వాన్స్‌లు వసూలు చేసినప్పటికీ, ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా పూర్తిగా నిలిపివేయడం, ఒప్పందం ప్రకారం ఫ్లాట్‌లను అప్పగించక పోవడాన్ని తెలంగాణ రెరా తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో భువంతేజ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొనుగోలుదారులకు రూ.26 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు.. హామీల అమలేది?

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేనిఫెస్టో తమకు భగవద్గీతతో సమానమని, అందులోని హామీలన్నింటినీ తప్పకుండా అమలు చేస్తామని మూడేళ్ల క్రితం ఇదే రోజున ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని హరీశ్‌రావు గుర్తుచేశారు. అయితే మూడేళ్లు గడిచినా హామీల అమలులో ఆశించిన పురోగతి లేదని విమర్శించారు. గాంధీభవన్ వేదికగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. ప్రజల ఆశలను ఓట్లుగా మలుచుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని ఆరోపించారు. మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ అంశంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఏది?

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 38 కేబినెట్ సమావేశాలు నిర్వహించినప్పటికీ, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని హరీశ్‌రావు నిలదీశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో హామీ అమలును పక్కనపెట్టారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీపై మళ్లీ ప్రశ్నలు

2024 మే 2న సిద్దిపేటకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, అదే ఏడాది ఆగస్టు 15 నాటికి తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కొమురవెల్లి మల్లన్నపై ఒట్టు పెట్టి చెప్పినప్పటికీ, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పూర్తికాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనూ పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదని విమర్శించారు.

రైతు భరోసా నిధులేవీ?

ఈ ఏడాది మార్చిలో సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాసంగి రైతు భరోసా నిధులను 45 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేస్తామని చెప్పి, గడువు దాటినా నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

హామీలు నెరవేరిస్తే శాలువాతో స్వాగతం

రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తే సీఎం రేవంత్‌రెడ్డికి శాలువా కప్పి స్వాగతం పలుకుతానని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరారు. హరీశ్‌రావు చేసిన ఈ విమర్శలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

ఆయిల్ పామ్ రైతులకు 80:20 ఆదాయ వాటా?



-మొదటిపేజీ తరువాయి

నాగేశ్వరరావును ఆయిల్ పామ్ రైతులు కలిసి తమ సమస్యలను వివరించారు. సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, గిట్టుబాటు ధరపై ఆందోళనలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ఆదాయ పంపిణీ విధానం తమకు ఆశించిన ప్రయోజనం కల్పించడం లేదని పేర్కొంటూ 80:20 నిష్పత్తిని అమలు చేయాలని కోరారు.

75:25 నిష్పత్తిని 80:20కి మార్చాలి

ప్రస్తుతం అమల్లో ఉన్న 75:25 ఆదాయ భాగస్వామ్య విధానాన్ని 80:20గా మార్చాలని రైతులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ మార్పు అమలైతే రైతులకు గిట్టుబాటు ఆదాయం పెరుగుతుందని వివరించారు. 80:20 విధానం వల్ల ఆయిల్ పామ్ గెలల టన్నుకు రూ.1,516 అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని తమ లెక్కలను మంత్రికి వివరించారు. రైతుల ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యల కోసం ప్రయత్నిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

టన్నుకు రూ.25 వేల కనీస ధరకు డిమాండ్

ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస గ్యారంటీ ధర ప్రకటించాలని రైతులు కోరారు. సాగు ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత ధరలు తమకు భారంగా మారుతున్నాయని తెలిపారు. ఎరువులు, కూలీల ఖర్చులు పెరిగినప్పటికీ అందుకు అనుగుణంగా గెలల ధరలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు వ్యయాలను పరిగణనలోకి తీసుకొని ధరలను సవరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎల్‌నినోతో దిగుబడులపై ప్రభావం

ఎల్‌నినో ప్రభావంతో ఆయిల్ పామ్ దిగుబడులు తగ్గాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు దిగుబడులు తగ్గుతుండగా, మరోవైపు ఎరువులు, కూలీలు తదితర పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని వివరించారు. దీంతో సాగు కొనసాగించడం ఆర్థికంగా భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే విధంగా ధరల విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు.

కేంద్రానికి లేఖ రాయాలని ఆదేశం

రైతుల విజ్ఞప్తులపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, 80:20 ఆదాయ పంపిణీ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శికి వెంటనే లేఖ రాయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ రైతులకు న్యాయమైన ధర, స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో రైతుల ఆదాయ భద్రత, గిట్టుబాటు ధర, పెట్టుబడి వ్యయాల నియంత్రణ కీలకంగా మారాయి. 80:20 ఆదాయ పంపిణీ ప్రతిపాదనపై కేంద్రం తీసుకునే నిర్ణయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా గుట్టురట్టు

హైదరాబాద్ : ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న ఓ ముఠాను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 10.50 లక్షల విలువైన 21 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కథనం ప్రకారం.. అంతర్రాష్ట్ర గంజాయి రవాణా, విక్రయాలపై.. హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు గంజాయిని తరలిస్తూ దందా కొనసాగిస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు చేశారు. బాలాపూర్ పోలీసులు, చార్మినార్ టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి.. గంజాయి రవాణా చేస్తున్న ముఠాపై దాడి చేశారు. ఈ ఆకస్మిక దాడిలో అంతరాష్ట్ర గంజాయి రవాణాదారుడు మహమ్మద్‌ను అరెస్ట్ చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి రూ. 10.50 లక్షల విలువైన 21 కేజీల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని బెర్హంపూర్ నుంచి హైదరాబాద్‌కు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. కాగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు వెల్లడించారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512